www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి | సంచిక | బుధవారం, ఏప్రిల్ 15, 2026 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసా చారి | పేజీలు : 8 | వెల : 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 319 | WEDNESDAY, APRIL 15, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |





## భానుడి భగభగ






హైదరాబాద్, ఏప్రిల్14 (వార్త వేదిక సూర్య): ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగకుండా జాతీయ స్థాయిలో విస్తృత చర్చలు జరపాలని సూచించారు. అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాల ద్వారానే నిర్ణయం తీసుకోవాలని ప్రధానికి విజ్ఞప్తి చేశారు. దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుపై ప్రభావం చూపే అంశం కావడంతో బాధ్యతాయుతంగా ఈ లేఖ రాసినట్లు తెలిపారు. ప్రస్తుతం మహిళా రిజర్వేషన్, పునర్విభజన, లోక్‌సభ సీట్ల పెంపు అనే మూడు వేర్వేరు అంశాలను ఒకదానితో ఒకటి ముడిపెట్టి ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారని, అవి పూర్తిగా వేర్వేరు విషయాలని స్పష్టం చేశారు.

# డీలిమిటేషన్‌పై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

## సీఎం రేవంత్ రెడ్డి

**మహిళల రిజర్వేషన్ బిల్లుకు పూర్తి మద్దతు..**

మహిళల రిజర్వేషన్ బిల్లుకు భారత జాతీయ కాంగ్రెస్ పూర్తిగా మద్దతు ఇస్తుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లలోనే 33 శాతం మహిళల రిజర్వేషన్‌ను యథాతథంగా వెంటనే అమలు చేయాలని సూచించారు.




# యుద్ధం వేళ ప్రధాని మోదీకి అమెరికా అధ్యక్షుడి ఫోన్..


**40 నిమిషాల పాటు సంభాషణ..**

పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఫోన్ చేసి మాట్లాడారు. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్-అమెరికా ద్వైపాక్షిక సహకారం, హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడం గురించి వీరి మధ్య చర్చ జరిగింది. ఈ విషయాన్ని ప్రధాని మోదీ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చలు విఫలమైన తర్వాత ప్రధాని మోదీతో ట్రంప్ మాట్లాడడం ప్రాధాన్యం సంతరించుకుంది

'మిత్రుడు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. వివిధ రంగాలలో ద్వైపాక్షిక సహకారంలో సాధించిన పురోగతిని సమీక్షించుకున్నాం. అన్ని రంగాలలో సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నాం. పశ్చిమాసియాలోని పరిస్థితి గురించి కూడా చర్చించాం. హోర్ముజ్ జలసంధిని తెరవడం, సురక్షితంగా ఉంచడం గురించి మాట్లాడుకున్నాం' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

భారత ప్రధాని, అమెరికా అధ్యక్షుడు మధ్య జరిగిన సంభాషణ గురించి భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియా గోర్ స్పందించారు. ఇద్దరు నేతల మధ్య సంభాషణ చాలా సానుకూలంగా, ఫలవంతంగా సాగిందని చెప్పారు. వీరిద్దరూ 40 నిమిషాల పాటు వివిధ అంశాల గురించి మాట్లాడుకున్నారని తెలిపారు. పశ్చిమాసియాలో పరిస్థితి గురించి ప్రధాని మోదీకి ట్రంప్ సమాచారం అందించారని తెలిపారు. శాంతి ప్రక్రియలో న్యూఢిల్లీ ప్రమేయాన్ని అమెరికా స్వాగతిస్తుందని గోర్ అన్నారు.

# 543 నుంచి 850కి పెరగనున్న ఎంపీ స్థానాలు..




## లోక్‌సభలో సీట్ల పెంపునకు కేంద్రం ప్రతిపాదన

ఢిల్లీ, వార్త వేదిక సూర్య

పార్లమెంట్‌లో లోక్‌సభ సీట్ల పెంపుపై కేంద్రం తాజా ప్రతిపాదనలు సిద్ధం చేసింది. దీని ప్రకారం లోక్‌సభ సీట్లు 543 నుంచి 850కి పెంచాలని కేంద్రం నిర్ణయించింది. ఈ మేరకు తగిన డ్రాఫ్ట్ కాపీని రూపొందించిన కేంద్రం పార్లమెంట్‌లోని పార్టీలకు, ఎంపీలకు అందజేసింది. మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 16, 17, 18 తేదీల్లో మూడు రోజులపాటు ఈ సమావేశాలు జరుగుతాయి.

కేంద్ర ప్రతిపాదనల ప్రకారం.. లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 ఎంపీ సీట్లు 850కి పెరుగుతాయి. ఇందులో రాష్ట్రాల్లో 815 స్థానాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 35 వరకు స్థానాలు పెరిగే అవకాశం ఉంది. ఇదే సమయంలో చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును కూడా పార్లమెంట్‌లో ప్రవేశపెడతారు. ప్రస్తుతం నారి శక్తి వందన్ అభినియం పేరుతో ఈ బిల్లును ప్రవేశపెట్టబోతుంది కేంద్రం.

# ఛత్తీస్‌గఢ్‌లో భారీ పేలుడు..10 మంది మృతి

ఇంటర్నెట్ డెస్క్: ఛత్తీస్‌గఢ్‌లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సక్తి జిల్లాలోని వేదాంత పవర్ ప్లాంట్లో బాయిలర్ పేలడంతో 10 మంది కార్మికులు మృతి చెందగా, సుమారు 40 మంది గాయపడ్డారు.

ఈ ఘటన బాయిలర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. పేలుడు తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సంఘటన సమయంలో అక్కడ పనిచేస్తున్న కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

ఈ ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటి అనే దానిపై పరిశీలన కొనసాగుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సహాయం అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం మరోసారి పారిశ్రామిక భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. భారీ పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

2

# హైడ్రాకు హైకోర్టు బ్రేకు

హైదరాబాద్, ఏప్రిల్14 (వార్త వేదిక సూర్య): ప్రజాస్వామ్య వ్యవస్థ పరిధిలో ఏర్పాటయ్యే కొన్ని సంస్థలు ప్రజాకంటకంగా తయారైతే ఎలా? అక్రమాలను అడ్డుకునేందుకు తగిలించిన కోరలతో అవి అమాయకులను కాటేస్తే ఎలా? చెరువులు, కుంటలు, తదితర జలవనరుల్లోకి చొచ్చుకుపోయిన జనావాసాల సమస్య పరిష్కారానికి ఏర్పాటైన హైడ్రా పనితీరును గమనించిన ఎవరికైనా ఈ తరహా సందేహాలు ముప్పిరిగొనడం సహజమే. అసలు చట్టం, న్యాయం అమలయ్యే దేశంలో ఇలాంటివి ఎలా జరుగుతున్నాయి? ఎందుకు జరుగుతున్నాయి? అర్ధరాత్రి, అపరాత్రి అనకుండా దాడులు చేయడం, ఇండ్లల్లో చిన్నపిల్లలు కనీసం పుస్తకాలు సర్దుకునే అవకాశం కూడా లేకుండా కూల్చివేతలు చేపట్టడం, ఉన్నపళంగా బస్తీవాసులను రోడ్డున పడేయటం వంటి చర్యలు అమానుషం కాకపోతే మరేమిటి? కోర్టుల నుంచి ఉపశమనం పొందే వీల్లేకుండా వారాంతాల్లో కూల్చివేతలు చేపట్టడం కుటిలబుద్ధిని సూచిస్తుందని చెప్పాలి. ఈ నిరంకుశ, కర్కశ బుల్డోజర్ ఆగడాలకు హైకోర్టు సోమవారం ఇచ్చిన ఆదేశాలతో బ్రేకులు వేయడం ముదావహం.

2

## బీహార్ సీఎం పదవికి రాజీనామా చేసిన నితీశ్‌కుమార్.. సామ్రాట్ చౌధరి సీఎం అయ్యే ఛాన్స్







# డీలిమిటేషన్‌పై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయా రాష్ట్రాల అసెంబ్లీల్లో కూడా అమలు చేయాలని కోరారు. మహిళల రాజకీయ సాధికారత కేవలం చట్టపరమైన మార్పుకాదని, అది ప్రజాస్వామ్యానికి ఒక నైతిక అవసరమని పేర్కొన్నారు. పునర్విభజనకు సంబంధించి గతంలో కూడా సీట్ల సంఖ్య పెంచకుండా కేవలం నియోజకవర్గాల సరిహద్దులను మారుస్తూ డీలిమిటేషన్ నిర్వహించారని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా దేశవ్యాప్తంగా అలాంటి ప్రక్రియను చేపట్టవచ్చని తెలిపారు. లోక్‌సభ సీట్లను 850కు పెంచే ప్రతిపాదన అసలైన వివాదాస్పద అంశమని పేర్కొన్నారు. ప్రస్తుత సీట్లను పెంచి వాటిని కేటాయించే ఆలోచనపై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల రిజర్వేషన్‌కు పూర్తి మద్దతు ఇవ్వటంతో పాటు, సీట్ల సంఖ్య పెంపు లేకుండా డీలిమిటేషన్‌కు తాము పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు.

**లోక్‌సభ సీట్ల పెంపునకు దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవు..**

జనాభా దామాషా ప్రకారం లోక్‌సభ సీట్ల పెంపు ప్రతిపాదనను అనేక రాష్ట్రాలు, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ రకంగా అమలు చేస్తే దేశంలో తలెత్తబోయే పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేశారు. 1970 నుంచి దేశం జనాభా నియంత్రణ విధానంపై దృష్టి పెట్టినప్పటికీ, రాష్ట్రాల వారీగా జనాభా నియంత్రణ అమలు జరిగిన తీరు భిన్నంగా ఉందని అన్నారు. జనాభాలో తేడాలతో జాతీయ ఐక్యతపై ప్రభావం పడే ప్రమాదాన్ని గుర్తించి, ఇందిరా గాంధీ, అటల్ బిహారి వాజ్‌పేయి వంటి నాయకులు ఈ అంశాన్ని ఒక్కోసారి 25 సంవత్సరాల పాటు వాయిదా వేసినట్లు తెలిపారు. ఆర్థిక సహకారం, సామాజిక, మానవ అభివృద్ధి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఈ పద్ధతిలో సీట్ల పెంపు చేస్తే దేశ ఫెడరల్ సమతుల్యత దెబ్బతింటుందని చెప్పారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు అన్ని ప్రాంతాల సమాన ప్రాతినిధ్యం దేశానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు.

**ఆ రాష్ట్రాలకు నష్టం..**

సీట్ల పెంపుతో దక్షిణ రాష్ట్రాలపై పడే ప్రభావాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విశ్లేషించలేదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలు దశాబ్దాలుగా జనాభా స్థిరీకరణ, ఆరోగ్యం, మానవ అభివృద్ధి రంగాల్లో కృషి చేశాయని తెలిపారు. ఇవన్నీ జాతీయ ప్రాధాన్యాలకు అనుగుణంగా చేపట్టిన చర్యలని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రతిపాదనతో ఈ రాష్ట్రాలన్నీ నిర్మాణాత్మకంగా నష్టపోతాయని, రాజకీయంగా బలహీనపడే పరిస్థితి ఏర్పడుతోందని వివరించారు. పోరాటా మోడల్ కేవలం గణాంకాల మార్పుగా కాకుండా, రాజకీయ అసమతుల్యతకు దారి తీస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రాలకు నిధుల పంపిణీలో ఇప్పటికే పక్షపాతం, వివక్ష ఉన్నట్లు తెలిపారు. బిహార్, ఉత్తర్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఎక్కువ నిధులు పొందుతుంటే, తెలంగాణకు తక్కువ నిధులు వస్తున్నాయని ఉదాహరణగా చెప్పారు. ఇది దక్షిణాది – ఉత్తరాది అసమానతలకు సంకేతమని పేర్కొన్నారు. నిధుల వివక్షకు అదనంగా ఇప్పుడు సీట్ల పెంపు కారణంగా రాజకీయంగా అన్యాయం జరుగుతుందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా సహకరించినప్పటికీ, పార్లమెంట్‌లో వారి ప్రాధాన్యం తగ్గిపోతుందని, జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న ఉత్తరాది – మధ్య ప్రాంత రాష్ట్రాలు లాభపడతాయని వెల్లడించారు.

**అభివృద్ధి ప్రమాణాల ఆధారంగా సీట్లను కేటాయించాలి..**

హైబ్రిడ్ మోడల్ ప్రకారం, కొత్తగా పెంచే సీట్లలో సగాన్ని ఈ పద్ధతిలో, మిగిలిన సగాన్ని రాష్ట్రాల ఆర్థిక భాగస్వామ్యం (+టాణా), అభివృద్ధి ప్రమాణాల ఆధారంగా కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. స్వామి వివేకానంద చెప్పినట్లుగా, మన ఆలోచనలకు తలుపులు తెరిచి కొత్త భావనలు స్వీకరిస్తే, ప్రజాస్వామ్య వ్యవస్థ, ప్రక్రియ అందరికీ న్యాయంగా, ఆమోదయోగ్యంగా ఉండే ఉత్తమ పరిష్కారాన్ని కనుగొంటుందని పేర్కొన్నారు. హైబ్రిడ్ మోడల్ ద్వారా అభివృద్ధి చెందిన రాష్ట్రాలు నష్టపోకుండా ఉండటంతో పాటు, ప్రజాస్వామ్య ప్రాతినిధ్య సూత్రం అమలవుతుందని అన్నారు. ఈ అంశంపై విస్తృత స్థాయిలో చర్చలు జరిపి, అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలతో కలిసి ఒక ఏకాభిప్రాయానికి రావాలని కోరారు. భారతదేశ బలం భిన్నత్వంలో ఏకత్వమని, ఇలాంటి కీలక నిర్ణయాలు ఆ ఏకత్వాన్ని బలోపేతం చేసేలా ఉండాలని పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ అందరికీ న్యాయం చేసే పరిష్కారాన్ని కనుగొంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# హైడ్రాకు హైకోర్టు బ్రేకు

(మొదటి పేజీ తరువాయి)

ఆగమేఘాల మీద జరిపే కూల్చివేతలకు చెక్ పెట్టింది. న్యాయవివాదంలో ఉన్న భూముల్లో సైతం రాత్రికి రాత్రే బోర్డులు పాతే మాఫియా ఎత్తుగడలు హైడ్రా అత్యుత్సాహానికి పరాకాష్టగా భావించాలి. సమాంతర ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? అని హైకోర్టు నిలదీయడం గమనార్హం. సూరారం భూముల్లో పాతిన బోర్డులు తొలగించాలని ఆదేశించడం హైడ్రాకు, ప్రభుత్వానికి చెంపపెట్టు.

ఒక అక్రమ నిర్మాణం వెలిసిందంటే అది అధికార యంత్రాంగం అలసత్వం వల్ల ఏర్పడిందే అయి ఉండాలనేది సాధారణ తర్కం. అది పూర్తయ్యే వరకు నిద్రపోయి ఇప్పుడు హఠాత్తుగా అక్రమమని కూల్చివేతకు ఎలా తెగబడతారని ఉన్నత న్యాయస్థానం మండిపడింది. తొలిదశలోనే అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటే కథ తనదాకా వచ్చేది కాదని చురకలు వేసింది. అక్రమ నిర్మాణమే అయినప్పటికీ కూల్చివేత సక్రమంగా ఉండాలని హైడ్రాకు గడ్డిపెట్టింది. అసలు ఏ విధివిధానాల ప్రకారం కూలుస్తున్నారో వాటిని తన ముందు ఉంచాలని హైకోర్టు ఆదేశించింది. సదరు విధివిధానాల సంగతి తేల్చేవరకు నిర్మాణాల జోలికి పోవద్దని హెచ్చరించడం హైడ్రా అక్రమాలను పరోక్షంగా ఎత్తిచూపడమే. హైడ్రా వంటి అనాలోచిత చర్యల పుణ్యమా అని రాష్ట్రంలో, ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ కుదేలు కావడం తెలిసిందే.

జలవనరుల హద్దుబద్దులు పరిరక్షించే సమున్నత లక్ష్యంతో ఏర్పాటైన హైడ్రా పనితీరు మొదటినుంచీ సందేహాస్పదంగానే ఉన్నది. నిబంధనలను గాలికి వదిలేసి దండయాత్రలా దూకుడుగా పోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పేదల పైకి బుల్డోజర్లు, పెద్దలకు జీహుజూర్ అన్నట్టుగా వివక్ష పాటించడంపై విమర్శలు వెల్లువెత్తున్నాయి. మనది సంక్షేమ రాజ్యం. ఏది చేసినా ప్రజాహితాన్ని దృష్టిలో పెట్టుకుని చేయాల్సిందే. మన ప్రజలను మన ప్రభుత్వమే శత్రుదేశీయుల్లా తరిమికొట్టడం విడ్డూరం. ఉన్నపళంగా వీధుల్లోకి నెట్టేస్తే నిర్వాసితులు హైడ్రాను తమ మీదకు ఉసిగొల్పిన సర్కార్‌ను మోటుమాటలతో కడిగిపారేస్తుండటం మనం చూస్తున్నాం. విపక్ష బీఆర్‌ఎస్ తనవంతుగా బాధితులను ఎప్పటికప్పుడు ఓదారుస్తూ ధైర్యం చెప్తున్నది. మరోవైపు ప్రభుత్వ అరాచకాలపై పోరాటం సాగిస్తున్నది. ఎఫ్‌టీఎల్ గుర్తింపు వంటి కనీస విధులను కూడా పట్టించుకోకుండా కూల్చివేతలకు పాల్పడుతుండటం బాధ్యతారాహిత్యం మాత్రమే కాదు, నిబంధనల ఉల్లంఘన కూడా అవుతుంది. అదీ న్యాయస్థానం చెప్పాల్సి రావడం దురదృష్టకరం. హైడ్రాకు హైకోర్టు గతంలో అనేకసార్లు అక్షింతలు వేసింది. ఈసారి గట్టిగానే తలంటు పోసింది. ఇప్పటికైనా హైడ్రా తన తీరు మార్చుకుంటుందా? ఎప్పటిలా ధిక్కారమే చూపుతుందా? అనేది త్వరలోనే తేలిపోతుంది.




## చలివేంద్రం ప్రారంభం

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య ) ఎస్వీఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం మంగళవారంభాస్కర్ టాకీస్ ఎదురుగా చలివేంద్రాన్ని డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీ టైగర్ ఓరుగంటి రాములు ప్రజల చేత పిలిపించుకున్న టైగర్ రాములు అనే పేరుతో అనేకమంది పేద ప్రజల బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి అనేక పోరాటాలు చేసిన వ్యక్తి. వారి జీవితాంతం అట్టడుగు వర్గాల అభివృద్ధికి నిరంతరం పాటుపడిన వ్యక్తి అదే సమయంలో ఏకాత్మత మానవతావాదం మూల సిద్ధాంతంగా పార్టీ అభివృద్ధికి విశేష కృషిచేసి వారి నాయకత్వంలో దక్షిణ భారతదేశంలోని మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకొని చింత సాంబమూర్తిదళిత ముద్దుబిడ్డని మున్సిపల్ చైర్మన్ గా చేయడం జరిగింది. ఓరుగంటి రాములు ఆశించిన లక్ష్యాలను సాధించే ఉద్దేశంతో ఎస్వీఆర్ ఫౌండేషన్ స్థాపించి అనేక ప్రజా సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న ఓరుగంటి వంశి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన సందర్భంగా,వేసవిలో ఎండలు తీవ్రమై ప్రజలు దాహార్తి సమస్యలు ఎదుర్కొంటున్న సమయంలో భాస్కర్ టాకీస్, డి ఇ ఒ ఆఫీస్ ఎదురుగా జన అవసా ప్రాంతాంగ ఉండే చోట చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు మంచినీరు అందించడం ద్వారా వాళ్ల దాహార్తిని తీర్చాలని అదేవిధంగా పేదలకు అవసరమైన ప్రతి విషయంలో అందుబాటులో ఉంటూ, ఎస్వీఆర్ ఫౌండేషన్ నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు, పట్టణ ప్రజలు ప్రముఖులు ఓరుగంటి వంశీ ప్రజల మన్ననలను పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లెబోయిన శ్యామ్ సుందర్ , పోతేపాక లింగస్వామి మిర్యాల వెంకటేశం , ఫకీరు మోహన్ రెడ్డి , బోగరి అనిల్ కుమార్ , గుండ్లపల్లి శాంతి స్వరూప్ , ఎం ఆనంద్ కత్తుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పేర్వాల గ్రామంలో అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

దేవరకొండ ఏప్రిల్ 14( వార్తా వేదిక సూర్య):- నల్గొండ జిల్లా నేరేడుగుమ్మ మండలం పేర్వాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు పేర్వాల గ్రామంలో ఘనంగా జరుపుకోవడం జరిగినది

రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భారీ ర్యాలీతో దళితవాడ నుండి మొదలుకొని పేర్వాల గ్రామపంచాయతీ వద్ద ఆ మహనుభావుని విచిత్ర పాఠానికి పూలమాల లేసి నివాళులర్పించినారు ఈ కార్యక్రమానికి మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర నాయకులు నల్గొండ జిల్లా ఇన్చార్జి ముదిగొండ ఎల్లేష్ మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ గారి కృషిని వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేరేడు గుమ్మ మండల అధ్యక్షులు చింతల ఆంజనేయులు పేర్వాల గ్రామ వార్డు నెంబర్



అచ్చి కన్యకా పరమేశ్వరి దావీద్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కత్తుల కుమార్ ముదిగొండ నరేష్ దారమళ్ళ ముత్యాలు చింతల ముత్యాలు కత్తుల వెంకటయ్య అచ్చి మల్లయ్య పల్లెటి వెంకటయ్య పేర్వాల వెంకటయ్య అచ్చి రమేష్ కత్తుల దుర్గయ్య ముదిగొండ రవి ముదిగొండ లక్ష్మణ్ పేర్వాల ముత్యాలు ముదిగొండ కిషన్ అచ్చి రమేష్ అచ్చి మల్లయ్య కత్తుల బుచ్చయ్య పేర్వాల ఈదయ్య కత్తుల వెంకటయ్య వెంకటయ్య ఆచ్చి కృష్ణయ్య పేర్వాల శాంతయ్య చింతల చిన్న లింగమయ్య చింతల చిన్న వెంకులు గ్రామ ప్రజలు తడితలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం : మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న

మోత్కూరు, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య): భారత రాజ్యాంగ నిర్మాత పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మోత్కూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, కౌన్సిలర్లు కురిమిళ్ల ప్రమీల, సుల్తాన్ స్వామి, మొగుళ్ళ అనురాధ, గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య, బీసు శ్రీకాంత్, నల్ల మధు, కారు పోతుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు

మోత్కూరు, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య ):




ఈనెల 14 నుండి 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అగ్నిమాపక కేంద్రం ఎస్సై భీముడు తెలిపారు. మంగళవారం ఇందుకు సంబందించిన వాల్ పోస్టర్లను తమ కార్యాలయం వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇళ్ళలో వస్తువులను అల్మారులలో పెట్టేటప్పుడు దూర దూరంగా ఉండేలా చూసుకోవాలన్నారు. చిన్నపిల్లలు అగ్గిపెట్టెలు ,లైటర్లు, టపాకాయలు ఇతర పదార్థాలను ఇంట్లో ఉంచకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర సిబ్బంది సిద్ధిక్ ,అర్వపల్లి, స్థానికులు జంగా శివ, చేతరాశి సోమక్క తదితరులు పాల్గొన్నారు.









## అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లీశ్వరీ -అశోక్

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య ) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుక సందర్భంగా 3 వ డివిజన్ పానగల్లు లో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా 3 వ డివిజన్ కార్పొరేటర్ పేర్ల మల్లీశ్వరీ -అశోక్ మాట్లాడుతూ...అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, విద్య కోసం ఎంతో కృషి చేసిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొవాలని అన్నారు.

## 543 నుంచి 850కి పెరగనున్న ఎంపీ స్థానాలు..

(మొదటి పేజీ తరువాయి)

2011 జనాభా లెక్కలకు అనుగుణంగా ప్రస్తుతానికి మహిళలకు రిజర్వేషన్ కల్పిస్తారు. దీని ప్రకారం మహిళలకు పార్లమెంట్‌లో 273 సీట్లు వచ్చే అవకాశం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లును, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును త్వరలోనే పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలని కేంద్రం లక్ష్యంగా నిర్ణయించుకుంది. ఈ రెండింటిని 2029 లోక్‌సభ ఎన్నికల్లో అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది.

నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్రం ఒక కమిటీని నిర్ణయిస్తుంది. ఈ కమిటీయే మహిళలకు సీట్లు కేటాయిస్తుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలైతే పార్లమెంట్‌తోపాటు రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ మహిళలకు సీట్లు పెరుగుతాయి. ఈ బిల్లులు అమలు చేయాలంటే రాజ్యాంగ సవరణ అవసరం. ఇందుకోసం రాజ్యాంగంలోని ఆర్టికల్ 55, ఆర్టికల్ 81లను సవరించాలి. ఇది 131వ రాజ్యాంగ సవరణ అవుతుంది.

## బీహార్ సీఎం పదవికి రాజీనామా చేసిన నితీశ్‌కుమార్.. సామ్రాట్ చౌధరి సీఎం అయ్యే ఛాన్స్

(మొదటి పేజీ తరువాయి)

: జేడీయూ అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ఈరోజు లోక్‌భవన్ చేరుకున్న ఆయన తన రాజీనామా లేఖను గవర్నర్‌కు సమర్పించారు. నితీశ్‌కుమార్ స్థానంలో ముఖ్యమంత్రిగా ఎవరు వస్తారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజీనామాను సమర్పించడానికి ముందు ఆయన మంత్రివర్గ సమావేశాన్ని చివరిసారిగా ఏర్పాటుచేశారు. మంత్రివర్గాన్ని రద్దు చేస్తున్న విషయాన్ని కేబినెట్ కు తెలియజేశారు.

నితీశ్‌కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా రెండు దశాబ్దాలు కొనసాగారు. ఇటీవల ఆయన రాజ్యసభ ఎంపీగా ప్రమాణ స్వీకారంచేశారు. ఈ నేపథ్యంలో ఆయన ఈరోజు ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రిగా పలువురు బీజేపీ నాయకుల పేర్లు వినిపిస్తున్నాయి. బీజేపీ నాయకుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో తొలిసారి ఆ పార్టీ ఈ పదవిని చేపట్టినట్లవుతుంది. అయితే ఇప్పటివరకు ఉపముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కేంద్ర సహాయమంత్రి నిత్యానందరాయ్ పేరు కూడా ఈ జాబితాలో ఉంది.

# భానుడి భగభగ

### దంచికొడుతున్న ఎండ.. ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు

### జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు

హైదరాబాద్, ఏప్రిల్14 (వార్త వేదిక సూర్య): ఎండలు దంచికొడుతున్నాయి. రెండు, మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోయాయి. మంగళవారం జిల్లాలోనే జహీరాబాద్‌లో 42.7 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రత నమోదైంది. కోహీర్ మండలంలోని దిగ్వాల్‌లో 42.4, కోహీర్ పట్టణంలో 41. 6, జహీరాబాద్ మండలంలోని మల్చెల్మాలో 41.6, అల్గోల్‌లో 41.3, న్యాల్‌కల్‌లో 40.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎండ తీవ్రత, ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు.ప్రస్తుతం 42.7 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు రానున్న రోజుల్లో 45 డిగ్రీల దాకా పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు ప్రకటించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

ఉదయం 9 గంటలు దాటిందంటే చాలు ఎండవేడికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం బయటకు రావడానికి జనం జంకుతున్నారు. ఫ్యాన్లు, ఏసీల వినియోగం పెరిగింది. విద్యుత్ వినియోగం పెరిగిపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్లు ట్రిప్ అవుతున్నాయి. విద్యుత్ కోతలు విధిస్తుండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వేసవి తాపాన్ని తీర్చుకునేందుకు ప్రజలు శీతల పానీయాలు, కూల్‌డ్రింక్స్, పండ్ల రసాలపైపు మొగ్గుచూపుతున్నారు.

ఎండల తీవ్రత వల్ల సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ప్రధాన రోడ్డు మార్గాలు నిర్మానుష్యంగా మారుతున్నాయి. జహీరాబాద్ పట్టణంలో చాలామంది వ్యాపారులు దుకాణాల ఎదుట గ్రీన్‌షెడ్లు ఏర్పాటు చేసుకున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉదయం, సాయంత్ర బయట పనులు చేసుకోవాలని, అత్యవసరమైతే తప్పా బయటకు వెళ్లకూడదని చెబుతున్నారు. ఎక్కువగా ద్రవ పదార్థాలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

## అణగారినవారికి ఆశగా నిలిచిన మహానేతగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

### మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలగ మల్ల యాదగిరి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య )



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా నల్లగొండ లో డీఈవో ఆఫీస్ కార్యాలయం చౌరస్తా లో వివిధ ప్రముఖులతో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్గొండ డి.ఎస్.పి శివరామ రెడ్డి , మాల మహానాడు నాయకులు గోలి సైదులు జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్, తెలగ మల్ల యాదగిరి మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నల్లగొండ టూ టౌన్ సిఐ పూలభిషేకం చేసి ఘనంగా జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలగ మల్ల యాదగిరి మాట్లాడుతూ...డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిన్నప్పటి నుండి అన్యాయాలను చూసి బాధపడ్డాడు. అవమానాలను ఆయుధంగా మార్చుకొని చదువుతో శక్తివంతుడయ్యాడు.

సమాజంలో సమానత్వం కోసం రాజ్యాంగాన్ని నిర్మించాడు.అణగారినవారికి ఆశగా నిలిచిన మహానేతగా చిరస్థాయిగా నిలిచిపోయాడని కొనియాడారు.



## అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా సాగాలి: కె. స్వామి గౌడ్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ) :
సమాజంలో మార్పు రావాలన్నా, అణగారిన వర్గాలకు న్యాయం జరగాలన్నా బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన 'చదువు, పోరాటం, సంఘటితం' అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ గుండెల్లో నింపుకోవాలని తెలంగాణ శాసన మండలి మాజీ చైర్మన్ కె. స్వామి గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో స్వామి గౌడ్ మాట్లాడుతూ, కేవలం విగ్రహాలకు పూలమాలలు వేయడమే కాకుండా, ఆయన ఆశయాలను గుర్తుచేసుకుని ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. "చదువు ద్వారా విజ్ఞానాన్ని పొందాలి, అన్యాయంపై పోరాడాలి, లక్ష్య సాధన కోసం అందరూ సంఘటితం కావాలి" అని అంబేద్కర్ చెప్పిన మాటలు నేటికీ, ఏనాటికీ ఆచరణీయమని ఆయన కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ఆయన కల్పించిన హక్కుల వల్లే నేడు సమాజంలో అందరికీ సమాన అవకాశాలు లభిస్తున్నాయని గుర్తు చేశారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాపోలు సత్తయ్య, సరికొండ దుర్గేష్, నాగేష్, వెంకటస్వామి, వి. నవీన్ మరియు ఇతర నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శం: బొమ్మ రాములు

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్‌లో డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల రెవెన్యూ అధికారి బొమ్మ రాములు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను ఆయన జీవితాంతం పాటించారని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ) :



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కాటేదాన్ డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాటేదాన్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు గోద పాండు యాదవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా చేవెళ్ల ఎస్సీ మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి, రంగారెడ్డి జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చేయడం వెంకటరమణ గుప్తా, బీసీ మోర్చా జిల్లా కార్యదర్శులు నెల్లుట్ల జగన్, రావుల భాస్కర్, బీసీ అసెంబ్లీ కన్వీనర్ బొమ్మరాజు నరసింహ, డివిజన్ మాజీ అధ్యక్షులు అడికే జనార్ధన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఉడుత లక్ష్మిఅలాగే రంగారెడ్డి జిల్లా నాయకులు సంతు గౌడ్, ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రామారావు, ఎస్టీ మోర్చా అధ్యక్షులు గోపాల్ నాయక్, గునవంత్ రావు, దినకర్, రాంబాబు, మాజర్, కొమురన్న, యాదగిరి, బస్వరాజు తదితర నాయకులు, కార్యకర్తలు, పార్టీ సీనియర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను యువత అందిపుచ్చుకోవాలి : పర్వతాల రాజేందర్

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ) :



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జంగమ్మెట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి.పి.ఇ.సి ఆర్గనైజింగ్ సెక్రటరీ పర్వతాల రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పర్వతాల రాజేందర్ మాట్లాడుతూ.. దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమానత్వానికి అంబేద్కర్ చేసిన కృషి అజరామరమని కొనియాడారు. రాజ్యాంగం ద్వారా ఆయన కల్పించిన హక్కులు నేడు ప్రతి పౌరుడికి రక్షణ కవచంలా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా యువత అంబేద్కర్ బోధించిన శిక్షించు చదువు, సమీకరించు ఐక్యత , పోరాడు అనే సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, విద్య ద్వారానే సాధికారత సాధ్యమవుతుందని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ సెక్రటరీ పి. సాయి ఉదయ్, నాయకులు పి. సదా మణిశంకర్, దశరథ్, శ్రీకాంత్ మరియు పలువురు స్థానికులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

# విధుల పట్ల నిబద్ధత..

### కార్మిక కుటుంబానికి యూనియన్ భరోసా

### పారిశుధ్య కార్మికురాలు బాలమణి మృతి: స్వగృహానికి వెళ్లి పరామర్శించిన వనంపల్లి జైపాల్ రెడ్డి

### జోనల్ అధికారులతో మాట్లాడి రూ. 20 వేల తక్షణ సాయం అందజేత



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ) :
అత్తాపూర్ సర్కిల్ పరిధిలో సుదీర్ఘకాలంగా పారిశుధ్య కార్మికురాలిగా సేవలందిస్తున్న పి. బాలమణి (50) ఆకస్మిక మరణం కార్మిక లోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. పదిహేనేళ్లుగా నిరంతరాయంగా పనిచేస్తూ, నలుగురు ఆడపిల్లలను సాకుతున్న ఆమె మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ సంఘం కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. బాలమణి మరణవార్త తెలియగానే జైపాల్ రెడ్డి వెంటనే జోనల్ స్థాయి మున్సిపల్ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. విధి నిర్వహణలో ఉన్న కార్మికురాలు మరణించినప్పుడు మానవతా దృక్పథంతో స్పందించాలని, దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తక్షణమే ఆర్థిక సాయం అందించాలని అధికారులను కోరారు. అధికారుల సానుకూల స్పందనతో తదుపరి చర్యలు వేగవంతం చేశారు. అనంతరం, శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామంలోని బాలమణి స్వగృహానికి జైపాల్ రెడ్డి నేతృత్వంలో యూనియన్ నాయకులు స్వయంగా వెళ్లారు. బాలమణి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆయన, కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులను ఓదార్చారు. దహన సంస్కారాల కోసం రూ. 20,000 నగదును స్వయంగా ఆమె కుమార్తెకు అందజేశారు. ఈ సందర్భంగా జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. బాలమణి మృతి పారిశుధ్య కార్మికులకు తీరని లోటు. అంత్యక్రియల అనంతరం ఆమె కుటుంబంలో ఒకరికి మున్సిపల్ శాఖలో ఉద్యోగం వచ్చేలా జోనల్ అధికారులపై ఒత్తిడి తెస్తాం. ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్లు విక్రమ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా అంబేద్కర్ కృషి చిరస్మరణీయం : అంబటి శ్రీనివాస్



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ) :
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని శారదా నగర్ కూడలిలో మంగళవారం ఘనంగా జరిగాయి. ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు బండారి వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ముందుగా శారదా నగర్ కూడలిలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం నాయకులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ జయంతి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, సమ సమాజ స్థాపన కోసం అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు సాంబశివరావు, బయలు దేవేందర్, ఆదర్శ్, మధు యాదవ్, మధు ముదిరాజ్, నాగరాజు, చంద్రకాంత్, స్థానికులు బాబాసాహెబ్‌కు నివాళులర్పించారు.

# అధికారుల అండతో 'కాంగ్రెస్' వీధి నాటకాలు: బి.ఆర్.ఎస్ ధ్వజం

### వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయడంలో వైఫల్యం

### నార్సింగి మున్సిపల్ అధికారుల తీరుపై ఆగ్రహం



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్, 14 ( వార్త వేదిక సూర్య ) :
నార్సింగి మున్సిపల్ సర్కిల్ పరిధిలో వీధి వ్యాపారుల సమస్యల పరిష్కారం పేరుతో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ నాయకులు కలిసి ఒక హై డ్రామా నడిపిస్తు న్నారని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు విమర్శించారు. మంగళవారం బి.ఆర్.ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, మరియు అందె లక్ష్మణ్ రావువిలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ యంత్రాంగంపై మండిపడ్డారు. ఒకవైపు మున్సిపల్ అధికారులు చట్టానికి విరుద్ధంగా వీధి వ్యాపారులను తొలగిస్తూ భయాందోళనలకు గురిచేస్తుంటే, మరోవైపు అదే సమస్యను కాంగ్రెస్ నాయకులు పరిష్కరించినట్లుగా నటిస్తూ రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. తాయి బజార్ పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేయడాన్ని గతంలోనే 'ది సిటిజన్స్ కౌన్సిల్' అనే స్వచ్ఛంద సంస్థ న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లి అడ్డుకుందని, ఆ విషయం మరువకముందే మళ్లీ అదే తరహా దోపిడీకి తెరలేపుతున్నారని మండిపడ్డారు. మణికొండ ప్రాంతంలో బి.ఆర్.ఎస్ పార్టీకి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేకనే అధికారులు, అధికార పార్టీ నాయకులు కలిసి ఈ నాటకాలు ఆడుతున్నారని వారు విమర్శించారు. నువ్వు ఏడ్చినట్టు చేయి – నేను కొట్టినట్టు చేస్తా అన్న చందంగా కాంగ్రెస్ తీరు ఉందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా వీధి నాటకాలు ఆపి, వ్యాపారులకు శాశ్వత ప్రాతిపదికన వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో బాధితుల పక్షాన పోరాటం ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

### శ్రీరామ్ నగర్ చౌరస్తాలో ఘనంగా 135వ జయంతి వేడుకలు

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ) :
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను శ్రీరామ్ నగర్ చౌరస్తాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కె. వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర కాలనీ మరియు నేతాజీ నగర్ నివాసి తులు స్వచ్ఛందంగా పాల్గొని బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దేశంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమానత్వ సాధనకు అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన రచించిన రాజ్యాంగం వల్లనే నేడు దేశప్రజలందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ధనుంజయ్, ఓంప్రకాష్, జోగి రవి, ఎన్. జగన్, అవునూరి బాబు రావు, సి.హెచ్. గోపాల్, రామారావు, శేఖర్, కరణ్, కృష్ణ, కిరణ్, సికిందర్, రమేష్, శ్రీనివాస్, నాగరాజు, ఎల్. రాము, నవీన్, రాజు, నరేష్, రాంబాబు తదితరులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు



## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ డా.హేమ సామల

సికింద్రాబాద్, ఎప్రిల్ 14(వార్త వేదిక సూర్య)
డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సీతాఫలమండిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ కార్పొరేటర్ డా.హేమ సామల ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డా. అంబేద్కర్ గారు సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం, సామాజిక న్యాయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య, స్వాభిమానమే అభివృద్ధికి మార్గమని అంబేద్కర్ గారి సిద్ధాంతాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ నాయకులు కరాటే రాజు,చిట్టి,దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా సాగాలి: రాజేంద్రనగర్ బీజేపీ నేతల పిలుపు

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య )



భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం రాజేంద్రనగర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోల్కొండ ఇంచార్జ్ వైస్ శ్రీధర్, రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకుడు కోరేది సదానంద, జిల్లా కార్యదర్శి మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, ప్రపంచ దేశాలన్నీ మెచ్చేలా అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించినమహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో అణ న వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మర ణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన సమానత్వ మార్గంలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని, ప్రతి కార్యకర్త అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరికీ న్యాయం చేకూరేలా కృషి చేయాలి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య )



భారత రాజ్యాంగ సృష్టికర్త, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను మణికొండ మర్రిచెట్టు వద్ద, నెక్నంపూర్ పాఠశాల వద్ద మరియు పుప్పాలగూడ ఎల్ఐసీ కాలనీ కూడలిలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని తెలిపారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీ యమని కొనియాడారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య ప్రాధా న్యతపై ఆయన చూపిన మార్గం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరికీ న్యాయం చేకూరేలా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు

# తెలంగాణ పోలీస్ అకాడమీలో అంబేద్కర్ జయంతి వేడుకలు





మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ) :
భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను రాజేంద్రనగర్‌లోని ఆర్‌బీవీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అకాడమీలోని ఏకశిలా భవనంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అకాడమీ అసిస్టెంట్ డైరెక్టర్లు భరత్, రాంబాబు మాట్లాడుతూ.. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు అజరామరమని కొనియాడారు. రాజ్యాంగ రచనా కమిటీ ఛైర్మన్‌గా ఆయన రూపొందించిన రాజ్యాంగం వల్లే నేడు పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం వంటి ప్రాథమిక హక్కులు అందుతున్నాయని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అత్యున్నతమైనదని, అనేక దేశాలకు ఇది ఒక దిక్సూచిలా నిలుస్తోందని వారు తెలిపారు. సమాజంలోని అణగారిన వర్గాల సాధికారత కోసం ఆయన పడిన తపన ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తిరుపతి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మహేష్, అబ్దుల్ నాయర్, ప్రవీణ్, రామకృష్ణ, శ్రీరాజ్, ఫణిలతో పాటు అకాడమీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని బాబాసాహెబ్ ఆశయాలను స్మరించుకున్నారు.

# దేశ రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం : ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు అతిథులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి అపారమని కొనియాడారు. దేశ రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.జాతి నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర అపూర్వమని, ఆయన



ఆలోచనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, నియోజకవర్గంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు

సికింద్రాబాద్, ఎప్రిల్ 14(వార్త వేదిక సూర్య)

భారత రాజ్యాంగ శిల్పి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ గారి 135 వ జయంతి పర్వదినం సందర్భంగా బౌద్ధనగర్ పాల కేంద్రం వద్ద రాము మరియు సచిన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... సమానత్వం, స్వేచ్ఛ మరియు సౌభ్రాతృత్వం అనే ఉన్నత విలువల పునాదులపై.. ఒక బలమైన, న్యాయబద్ధమైన నవ భారత నిర్మాణానికి బాబాసాహెబ్ స్పష్టమైన రూపాన్నిచ్చారు. సమాజంలో అట్టడుగున ఉన్న కడగొట్టు వ్యక్తికి సైతం హక్కులు, ఆత్మగౌరవం మరియు సమాన అవకాశాలు దక్కాలనే ఉదాత్త లక్ష్యంతో ఆయన తన జీవితాన్ని అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ మాజీ కార్పొరేటర్ కంది శైలజ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

చౌటుప్పల్ ఏప్రిల్ 14 వార్త వేదిక సూర్య.



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ అధ్యక్షులు కడారి కల్పనా యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్: బి. ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ జిల్లా ఉపాధ్యక్షులు రమణగొని శంకరయ్య 2 వ వార్డు కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య 6 వ కౌన్సిలర్ ఆలే శ్రీలత చిరంజీవి 18 వ వార్డు కౌన్సిలర్ బుద్ద సురేష్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి పిల్ల బుచ్చయ్య ఊదరి రంగయ్య ఎర్ర నరసింహ బొడ్డు యాదయ్య పిల్ల శ్రీధర్ ఎర్ర శ్రీకాంత్ తూర్పునూరి నరసింహ మరియు బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్ ఇటికాల దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు

### చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్



చౌటుప్పల్ ఏప్రిల్ 14 వార్తా వేదిక సూర్య.

విద్యార్థులు ఇష్టపడే చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు మంగళవారం

చౌటుప్పల్ మున్సిపాలిటీ లో ఉన్న మల్లికార్జున ఒలంపియాడ్ స్కూల్లో గ్రాడ్యువేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు సర్టిఫికెట్లు వారి చేతుల మీదుగా అందజేశారు. అనంతరం చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు మరియు చిన్నతరం నుండి విద్యని నిరంతరం అభ్యసించే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు అందుకుంటారని చిన్నపిల్లలని క్రమశిక్షణ ఉన్నత విలువలతో కూడిన విద్యని అందించడం ద్వారా సమాజంలో ఉన్నత పదవులలో ఉండి సమాజానికి సేవ చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ ఎంఈఓ గురువారావ్ మరియు మల్లికార్జున హై స్కూల్ చైర్మన్ మారపల్లి మల్లారెడ్డి డైరెక్టర్లు భీమిడి ధరణి మారెపల్లి తేజస్విని ప్రిన్సిపాల్ కన్నయ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# జనం కోసం.. జవాబుదారీతనం వైపు

### : మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో డిసిపి ఆకస్మిక తనిఖీ!

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ) :

పోలీస్ అంటే కేవలం లాఠీ కాదు.. ప్రజలకు భరోసా ఇచ్చే ఆయుధం.ఈ మాటను అక్షరాలా నిజం చేస్తూ, రాజేంద్రనగర్ జోన్ డిసిపి ఎస్. శ్రీనివాస్, ఐపిఎస్ మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. సాధారణ తనిఖీలా కాకుండా, వ్యవస్థలోని లోటుపాట్లను సరిదిద్దుతూ, బాధితుల్లో ధైర్యాన్ని నింపే ఒక 'మోటివేషనల్ విజిట్' లా ఈ పర్యటన సాగింది. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఏ వ్యక్తి అయినా మొదట కలిసేది రిసెప్షన్ సిబ్బందినే. అక్కడ ఎదురయ్యే చిరునవ్వు, పలకరింపు సగం భయాన్ని పోగొడుతుందని డిసిపి అభిప్రాయపడ్డారు. రిసెప్షన్ విధులను పరిశీలిస్తూ, ఫిర్యాదుదారులతో మర్యాదగా మెలగాలని, రిజిస్టర్ల నిర్వహణలో పారదర్శకత ఉండాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

అధికారిక హోదాని పక్కన పెట్టి, స్టేషన్‌లో ఉన్న బాధితులతో డిసిపి ముఖాముఖి మాట్లాడటం అక్కడి వారిని ఆశ్చర్యానికి గురిచేసింది. సార్, మా కేసు ఎంతవరకు వచ్చింది? అని అడిగిన బాధితులకు.. మేము ఉన్నాం, మీకు న్యాయం జరుగుతుంది" అని ఆయన ఇచ్చిన భరోసా వారిలో కొత్త ఆశను నింపింది. కేసుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకోవడమే కాకుండా,



బాధితులకు అందుతున్న సహకారంపై ఆరా తీశారు. తనిఖీ అనంతరం స్టేషన్ సిబ్బందిని ఉద్దేశించి డిసిపి ఉత్తేజకరమైన ప్రసంగం చేశారు. మనం చేసే ప్రతి పనిలో పారదర్శకత ఉండాలి. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు మన దగ్గరకు వస్తారు, వారికి త్వరితగతిన న్యాయం అందించడమే మన ప్రథమ కర్తవ్యం. పోలీస్ స్టేషన్ అంటే భయం కాదు, అది ఒక భరోసా కేంద్రంగా ఉండాలి. ఈ ఆకస్మిక తనిఖీలో మైలార్‌దేవ్‌పల్లి ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ, డీఐ మక్బూద్ అలీ, ఎస్ఐపీ విశ్వనాథ్ రెడ్డి, ఏఎస్ఐ లాల్యా నాయక్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# 'అరైవ్ అలైవ్' అవగాహన సదస్సు



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ) :

ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం తీసుకురావడమే లక్ష్యంగా రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండో రోజు 'అరైవ్ అలైవ్' ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా ఎన్ ఆర్ ఐ డి, ఆర్ టీ సి డిపో, మరియు పల్లెచెరువు వద్ద ఏర్పాటు చేసిన వేదికలపై ఈ అవగాహన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగారాజేంద్రనగర్ ట్రాఫిక్ ఎస్ హెచ్ ఒ మాట్లాడుతూ, పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని పిలుపునిచ్చారు.

ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం (డబ్ల్యూ డి ఎల్), రాంగ్ సైడ్ డ్రైవింగ్ మరియు మితిమీరిన వేగం వంటి ప్రమాదకరమైన చర్యల వల్ల కలిగే నష్టాలను వివరించారు. నిబంధనల ఉల్లంఘన వల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా, కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని హెచ్చరించారు. కార్యక్రమం చివరలో, రోడ్డు నిబంధనలను పాటిస్తూ సురక్షిత ప్రయాణమే లక్ష్యంగా పనిచేస్తామని అందరితో 'అరైవ్ అలైవ్' ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాన్ షాప్ తాళాలు పగులగొట్టి చోరీ

### - నిందితులను పట్టుకున్న మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు

మైలర్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య)

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన పాన్ షాప్ దొంగతనం కేసులో పోలీసులు చురుకుగా స్పందించి, కేవలం 24 గంటల్లోనే ఇద్దరు నిందితులను పట్టుకుని, చోరీ చేసిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.ఏప్రిల్ 13, 2026 ఉదయం సోహైల్ పాషా తన పాన్ షాప్ (తాండా గరం హోటల్ వద్ద) తాళం పగులగొట్టబడినట్లు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. షాప్‌లోని పాన్ వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించారు. వెంటనే పోలీసులు క్రైమ్ నం. 373/2026 కింద కేసు



నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలు సేకరించి, ఏప్రిల్ 14న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అజర్ ఖాన్ (35), కేటరింగ్ వ్యాపారి, బండ్లగూడ, షేక్ ఫిరోజ్ (21), ఆటో డ్రైవర్, కలాపతర్. నిందితుల వద్ద నుంచి చోరీ చేసిన పాన్ షాప్ సామగ్రి, తాళాలు పగులగొట్ట డానికి ఉపయోగించిన పరికరాలు, అలాగే నేరానికి ఉపయోగించిన టీ 13 యూబి 7757 నంబర్ గల ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ చంద్రాయణగుట్ట ఎ. సుధాకర్ పర్యవేక్షణలో, ఎస్హెచ్ఓ బి. సత్యనారాయణ, డీఐ మక్సూద్ అలీ, డీఎస్ఐ ఎస్.వి. రమణ మరియు క్రైమ్ సిబ్బంది సమన్వ యంతో పనిచేసి నిందితులను పట్టుకోవ డంలో విజయవం తమయ్యారు.అరెస్ట్ చేసిన నిందితులను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం వారిని రిమాండ్‌కు పంపింది.

# ప్రాణదాతలుగా మారండి.. చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపండి!

### కాటేదాన్‌లో స్ఫూర్తిదాయకంగా సాగిన మెగా రక్తదాన శిబిరం

మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ) :

మనం ఇచ్చే రక్తం మరొకరికి జీవం పోస్తుందని, తలసేమియా వంటి వ్యాధులతో పోరాడుతున్న చిన్నారుల పాలిట మనం ఇచ్చే ప్రతి రక్తపు బొట్టు ఒక వరమని శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి సభ్యులు చాటి చెప్పారు. కాటేదాన్ శ్రీ అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి విషు పూజ మరియు అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం సామాజిక బాధ్యతకు అద్దం పట్టింది దేవుడికి చేసే



పూజతో పాటు, ఆపదలో ఉన్న తోటి ప్రాణాన్ని కాపాడడమే నిజమైన భక్తి" అనే నినాదంతో ఈ కార్యక్రమం జరిగింది. తలసేమియా బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో యువత ఉత్సాహంగా పాల్గొని, తమ రక్తాన్ని దానం చేసి 'మానవత్వం' చాటుకున్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పండ్లు, సర్టిఫికెట్లు అందజేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ.. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, ఒక్కరు ఇచ్చే రక్తం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందని తెలిపారు. ముఖ్యంగా తలసేమియా బాధిత చిన్నారులకు క్రమ తప్పకుండా రక్తం అవసరమవుతుందని, వారిని ఆదుకోవడానికి ప్రతి ఒక్కరూ మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కోరారు. మానవతా దృక్పథంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## మణికొండలో విశ్రాంత బ్యాంక్ మేనేజర్ అదృశ్యం



మైలర్ దేవ్ పల్లి, ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ) :

మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అలకాపూర్ టౌన్‌షిప్‌లో ఓ వృద్ధుడు అదృశ్యమైన ఘటన స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. పోలీసులు మరియు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. ఒడిశా రాష్ట్రానికి చెందిన భవానీ శంకర్ గురు (72) అనే విశ్రాంత బ్యాంక్ మేనేజర్, అలకాపూర్ టౌన్‌షిప్ రోడ్ నంబర్ 25లోని 'ఆర్ఆర్ విలేజ్ పాయింట్' అపార్ట్‌మెంట్‌లో తన అల్లుడు భవానీ శంకర్ పాండాతో కలిసి ఉంటున్నారు. సోమవారం సాయంత్రం సుమారు 5:35 గంటల సమయంలో నిత్యం వెళ్లే విధంగానే సాయంత్రం నడక (ఈవినింగ్ వాక్) కోసం ఆయన ఇంటి నుండి బయటకు వెళ్లారు. చీకటి పడినా ఆయన తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పరిసర ప్రాంతాల్లో గాలించారు.

అదృశ్యమైన సమయంలో ఆయన తెల్లటి పోలో టీ-షర్ట్, డార్క్ డెనిమ్ జీన్స్ ధరించి ఉన్నారు. సుమారు 5 అడుగుల 11 అంగుళాల ఎత్తు ఉంటారు. ఆయనకు గుండె సంబంధిత సమస్యలు, డయాబెటిస్ ఉండటమే కాకుండా.. జ్ఞాపకశక్తి మందగించడం, కంటి చూపు సమస్యలతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదులో పేర్కొన్నారు. అన్ని చోట్లా వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బాధితుని అల్లుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యక్తికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే 9121961706 నంబర్‌కు గానీ, స్థానిక పోలీసులకు గానీ సమాచారం అందించాలని కోరారు.

## సికింద్రాబాద్ లో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

సికింద్రాబాద్, ఎప్రిల్ 14(వార్త వేదిక సూర్య)





సికింద్రాబాద్ నియోజకవర్గం బన్సీలాల్పేట చాచాలాల్ నెహ్రూ నగర్ బస్తీలో ఘనంగా సికింద్రాబాద్ డిసిసి ప్రెసిడెంట్ దీపక్ జాన్ అధ్వర్యంలో మంగళవారం ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సనత్ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కోట నీలిమ, సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అడం సంతోష్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సనత్ నగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కోట నీలిమ మాట్లాడుతూ...ప్రపంచ దేశాలన్నీ మెచ్చేలా అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించినమహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. సమాజంలో అణ న వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన చూపిన సమానత్వ మార్గంలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని, ప్రతి కార్యకర్త అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కోఆర్డినేటర్ జి.స్వరూప రాణి, రాజేందర్ యాదవ్, అనిల్, రాజేష్, బెనర్జీ, టోనీ, సునీల్, తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలతో సమాన సమాజ నిర్మాణం కోసం యువత ముందుకు రావాలి

### డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ

చౌటుప్ప ఏప్రిల్ 14 వార్తా వేదిక సూర్య



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పల్లె మధు కృష్ణ మాట్లాడుతూ

అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛకు పునాది అని, కులవ్యవస్థ నిర్మూలన, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. విద్య ద్వారా సాధికారత పొందాలని, హక్కుల కోసం సంఘటితంగా పోరాడాలని అంబేద్కర్ ఇచ్చిన సందేశం ప్రతి యువకుడు ఆచరణలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రస్తుతం దేశంలో యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు నిరుద్యోగం, విద్య ఖరీదు, అవకాశాల లోపమని ఆయన పేర్కొన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా యువత భవిష్యత్తును ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. కార్పొరేట్ విధానాల వల్ల విద్య రంగం పూర్తిగా ప్రైవేటు చేతుల్లోకి వెళ్లి పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్య అందకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ముందుకు రావాలని, విద్యా హక్కు, ఉపాధి హక్కు, సామాజిక న్యాయం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు

ఈ కార్యక్రమంలో ఐలూ జిల్లా ఉపాధ్యక్షులు తడక మోహన్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తిగుల్ల శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నత్తి నరేష్,మండల ఉపాధ్యక్షులు గండని లక్ష్మీపతి ప్రజాసంఘాల నాయకులు

బొడ్డు అంజిరెడ్డి, బోయ యాదయ్య, వనం విజయకుమార్, పాలమకుల రాకేష్, బొడ్డు రాజు, పాషాభాయ్,కొండే మణికంఠ, వరుణ్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు

-భారతదేశం ప్రపంచంలో అదిపెద్ద ప్రజా స్వామ్య దేశంగా ఎదుగుతుంది అంటే అది అంబేద్కర్ గారు రచించిన స్ఫూర్తి.
-నేటి యువత అంబేద్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకోవాలి
-పేదరికం అనేది చదవుకోవడానికి అడ్డు రాకూడదని అంబేద్కర్ గారిని చూసి నేర్చుకోవాలి
-కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వంలేదు.
-ఆనాడు కేసీఆర్ గారు ఒక్కో విద్యార్థికి రూ. 20 లక్షలు ఇచ్చి విదేశాల్లో చదివించారు
దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే..సచివాలయానికి అంబేద్కర్ గారి పేరుపెట్టిన ఒకే ఒక్క నాయకుడు మన కేసీఆర్ గారు
-ఈ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా హైదరాబాద్ నడిబొడ్డున్న కేసీఆర్ గారు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేస్తే..ఇది కేసీఆర్ పెట్టించిండు అని రేవంత్ రెడ్డి దానికి తాళం వేపించి పెట్టిండు..
-కనీసం అంబేద్కర్ కు దండ కూడా వేయని సంకుచిత మనస్తత్వం ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
-కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం
-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య):-

భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగబద్ధంగా సాధ్యమైందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని గుడిపల్లి మండలం చిలుకమర్రి గ్రామంలో సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో అదిపెద్ద ప్రజా స్వామ్య దేశంగా ఎదుగుతుంది అంటే అది అంబేద్కర్ గారు



రచించిన స్ఫూర్తి అని ఆయన అన్నారు.నేటి యువత అంబేద్కర్ గారిని స్ఫూర్తిగా తీసుకోవాలి

-పేదరికం అనేది చదవుకోవడానికి అడ్డు రాకూడదని అంబేద్కర్ గారిని చూసి నేర్చుకోవాలి అని ఆయన కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నర సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వంలేదు అని ఆయన అన్నారు.ఆనాడు కేసీఆర్ గారు ఒక్కో విద్యార్థికి రూ. 20 లక్షలు ఇచ్చి విదేశాల్లో చదివించారు

దేశంలో 28 రాష్ట్రాలు ఉంటే..సచివాలయానికి అంబేద్కర్ గారి పేరుపెట్టిన ఒకే ఒక్క నాయకుడు మన కేసీఆర్ గారు అని ఆయన అన్నారు.కుల వివక్షకు తావులేకుండా అత్యున్నత విలువలతో కూడిన లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు బాబాసాహెబ్ అనుసరించిన ఆశయాలు కార్యాచరణ మహోన్నతమైనవని అన్నారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను అంబేద్కర్ స్ఫూర్తితోనే కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం అమలు పరిచిందని గుర్తు చేసుకున్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసి, సబ్బండ వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం బీఆర్ఎస్ సర్కార్ ప్రాధాన్యతాక్రమంలో అమలుపరచిన ఆర్థిక సామాజిక విధానాలలో బాబాసాహెబ్ ఆశయాలు ఇమిడి ఉన్నాయని తెలిపారు. దళితుల అభివృద్ధికోసం వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రత్యేక ప్రగతినిధి ( ఎస్సీ సబ్ ప్లాన్) చట్టాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దళిత పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన టీఎస్ ప్రైడ్ కార్యక్రమం నేటికీ సత్ఫలితాలనిస్తున్నదన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు నెలకొల్పే దళిత పారిశ్రామిక వేత్తలకు కేసీఆర్ సర్కార్ పావలా వడ్డీకే రుణాలను అందించిందన్నారు. మార్కెట్ కమిటీల్లో కాంట్రాక్టు పనుల్లో దళితులకు రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గురుకులాలు సాధిస్తున్న అద్భుత విజయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ సర్కార్ గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించిందన్నారు. విద్యతో పాటు పలు అనుబంధ రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకునేందుకు వారికి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యేక శిక్షణను ఇప్పించిందన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో దళిత, గిరిజన బిడ్డలు ఉన్నత శిఖరాలకు ఎదుగుతుండడాన్ని ప్రపంచం ప్రశంసిస్తున్నదని ఆనందం వ్యక్తం చేశారు. విదేశీ విద్యానిధి ద్వారా దళిత గిరిజన బిడ్డలకు ప్రభుత్వం విదేశీ విద్యనందిస్తున్నదన్నారు. కులాంతర వివాహాలను ప్రోత్సహించడం ద్వారా కుల రహిత సమాజానికి బాటలు వేసేందుకు ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం దళితుల పక్షపాతి అన్నారు. హైదరాబాద్ నగరంలో హుస్సేన్ సాగర్ నడిబొడ్డున 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కేసీఆర్ సర్కార్ అవిష్కరించిందన్నారు. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్ర సెక్రటేరియట్ కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును పెట్టిందన్నారు. కేసీఆర్ సర్కార్ దళితుల అభ్యున్నతి కోసం పాటుపడుతూ దేశానికే దిక్సూచిగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్,వద్యా రమేష్ నాయక్ బి ఆర్ ఎస్ ,మండల పార్టీ అధ్యక్షులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ వల్లపురెడ్డి, టీవీఎన్ రెడ్డి , చందంపేట మాజీ పిఎసిఎస్ చైర్మన్ జాలే నర్సింహా రెడ్డి స్థానిక సర్పంచ్ అశ్విని రాజేందర్ రెడ్డి , గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి , మాజీ ఎంపీపీ పార్వతి చందూ నాయక్ , మాజీ వైస్ ఎంపీపీ అర్వపల్లి నర్సింహా , మునగాల అంజి రెడ్డి,గోలి గిరి,మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, వివిధ పార్టీల ల నాయకులూ , ప్రజా ప్రతినిధులు కులసంఘులు తదితరులు పాల్గొన్నారు

# అణగారినవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయులు అంబేద్కర్

### బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఏప్రిల్ 14( వార్తా వేదిక సూర్య ):-

అణగారినవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయులు అంబేద్కర్ గారు అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు మంగళవారం దేవరకొండ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్బండ వర్గాల ప్రజలకు హక్కులు పంచిన సమ సమాజ స్వాప్నికుడు అంబేద్కర్ అని ఆయన అన్నారు.భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన మహా మేధావి అంబేద్కర్ గారు అని ఆయన అన్నారు.బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితోనే తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలన సాగింది అని ఆయన గుర్తు చేశారు.కుల వివక్షకు తావులేకుండా అత్యున్నత విలువలతో కూడిన లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా భారతదేశాన్ని తీర్చిదిద్దేందుకు బాబాసాహెబ్ అనుసరించిన ఆశయాలు కార్యాచరణ మహోన్నతమైనవన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగబద్ధంగా సాధ్యమైందని తెలిపారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ కార్యక్రమాలను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితోనే కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరిచిందని గుర్తు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసి, సబ్బండ వర్గాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం బీఆర్ఎస్ సర్కార్ ప్రాధాన్యతాక్రమంలో అమలు పరచిన ఆర్థిక, సామాజిక విధానాలలో బాబాసాహెబ్ ఆశయాలు ఇమిడి ఉన్నాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సర్కార్ దళితుల అభివృద్ధి కోసం వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రత్యేక ప్రగతినిధి ( ఎస్సీ సబ్ ప్లాన్) చట్టం ఏర్పాటు చేసిందన్నారు. దళిత పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన టీఎస్ ప్రైడ్ కార్యక్రమం సత్ఫలితాలను ఇచ్చిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు నెలకొల్పే దళిత పారిశ్రామిక వేత్తలకు బీఆర్ఎస్ ప్రభుత్వం పావలా వడ్డీకే రుణాలను అందించిందన్నారు. మార్కెట్ కమిటీల్లో కాంట్రాక్టు పనుల్లో దళితులకు రిజర్వేషన్లు కల్పించిన విషయాన్ని గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీల విద్యాభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గురుకులాలు సాధించిన అద్భుత



విజయాలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ సర్కార్ గురుకులాలల్లో నాణ్యమైన విద్యను అందించిందన్నారు. ప్రపంచంతో పోటీ పడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో దళిత, గిరిజన బిడ్డలు ఉన్నత శిఖరాలకు ఎదుగుతుండడాన్ని ప్రపంచం ప్రశంసిస్తున్నదని ఆయన తెలిపారు.అంబేద్కర్ గారి బోధనలను, ఆశయాలను, విలువలను భావితరాలకు అందించేలా.. హైదరాబాద్ నగరం నడిబొడ్డున 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ గారి పేరుపెట్టి వారికి సమున్నత గౌరవాన్ని కల్పించింది బిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు, కౌన్సిలర్లు కేతావత్ రుప్లా,పొట్ట మురళి, పొట్ట మధు,బొడ్డుపల్లి కృష్ణ,బురాన్, గండూరి లక్ష్మణ్,వడత్య గణేష్,ముదిగొండ హరిదాస్, గోరేటి జైపాల్,నేనవత్ నాగార్జున, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

### ఎస్ఐ ఎం.సంజీవరెడ్డి

గట్టుప్పల ఏప్రిల్14.వార్త వేదిక సూర్య:

99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్ఐ సంజీవరెడ్డి అరైవ్- అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై" పై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని,డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడరాదని, మద్యం సేవించి వాహనాలు నడప రాదని,అతివేగంగా వాహనాలు నడపరాదని, ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెంట్, సీట్ బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీ ప్రమాణాలు పాటించాలని, మైనర్లకు తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు.ఇలాంటి ఘటనలు చట్టపరమైన నేరమని అన్నారు.రూల్స్ అతిక్రమించిన వారికి జరిమానాతోపాటు, శిక్షకు గురవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో




తాహశీల్దార్ రాములు,సర్పంచ్ నామని జగన్నాథం,దండు యాదగిరిరెడ్డి, దోర్నాల భరద్వాజ్, ఉప సర్పంచ్ కమ్మం లక్ష్మయ్య,ఇడం కైలాసం వార్డు సభ్యులు, పున్న కిషోర్ ,కర్నాటి వెంకటేశం,పెదగని నరేందర్ ,నారని జగన్ ,పున్న ఆనంద్, శివ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య )

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ బ్రాంచ్ లో జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ డాక్టర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ గోలి అమరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో దూర దృష్టితో మనకు గొప్ప రాజ్యాంగాన్ని అందించారని ఆ రాజ్యాంగం స్ఫూర్తితోనే దేశ ప్రజలందరూ కట్టుబడి ఉండాలని. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరం పాటుపడాలని. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ యూత్ ఆధ్వర్యంలో నర్సింగబట్ల గ్రామ చత్రపతి శివాజీ యూత్ సభ్యులు అంబేద్కర్ జయంతి సందర్భంగా 25 మంది రక్తదానం చేశారు.మేనేజింగ్ కమిటీ సభ్యులు బుక్క ఈశ్వరయ్య జన్మదినం సందర్భంగా వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ డాక్టర్ ఏ సి హెచ్ పుల్లారావు, మేనేజింగ్ కమిటీ సభ్యులు బుక్క ఈశ్వరయ్య, సూరెడ్డి సరస్వతి డే కేర్ సెంటర్ సభ్యులు చత్రపతి శివాజీ యూత్ సభ్యులు కొనక శివ, చామకూర మహేష్, కర్నాటి నిఖిల్, బడుగుల కిరణ్, తిరుమల శివా, దోమలపల్లి రాజు, రాపోలు రాజేష్ చింతకింది మహేష్ బడుపుల శేఖర్ బడుపుల సాయిరాం, ఎల్లమ్మల కోటేష్,యూత్ వాలంటీర్స్ బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ నిర్మల, సద్దాం హుస్సేన్, మినాద్, అనిత, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# దోన్యాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

దేవరకొండ ఏప్రిల్ 14( వార్త వేదిక సూర్య):-

కొండమల్లేపల్లి మండల పరిధిలోని దోన్యాల గ్రామంలో డా.భీంరావు రాంజీ అంబేద్కర్ గారి జయంతి వేడుకలు ఘనంగా మంగళవారం రోజు దున్యాల గ్రామంలో జరిగింది.ఈ వేడుకల్లో గ్రామానికి చెందిన సుమారు 100 మందితో గ్రామంలో ర్యాలీ నిర్వహించినారు .ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమత సైనిక్ దల్ కొండమల్లెపల్లి మండల కన్వీనర్ మేదరి ప్రసాద్ మాట్లాడుతూ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14న జన్మించి భారతదేశం అంతట ఈరోజు అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకుంటున్నారు అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగ పలాలే ఈరోజు మనం అనుభవిస్తున్నాం ఆయన రాసినటువంటి రాజ్యాంగం ఇప్పుడున్నటువంటి వ్యవస్థ ఆయన రాసిన రాజ్యాంగమ కొంతమంది స్వార్థపరులు దానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తున్నారు అందుగాను దళితులంతా ఏకమై మనకు వచ్చే రాజ్యాంగ పొలాలు దక్కించడం కోసం మనమంతా ఏకమై చదువుతోపాటు ఆర్థికంగా ముందుకు పోవాల్సిన అవసరం ఉందని అన్నగారిన వ్యవస్థనుండి బయటపడవలసిన అవసరం ఉందని ఆయన అన్నారు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మనం ప్రజలకు చైతన్యం చేయవలసిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గ అధికార ప్రతినిధి అందుగుల సీతయ్య,మాజీ సర్పంచ్ గుండాల యాదయ్య యాదవ్, ఇరిగి సహదేవులు,దాసరి సత్యనారాయణ, కున్ రెడ్డి శ్రీను, ఇడమోని సైదులు,అందుగుల జంగయ్య,ఎలిమినేటి రాములు, ఎలిమినేటి నరేష్,అందుగుల శ్రీను,అందుగుల లక్ష్మయ్య,సందె రాములు,దాసరి యాదగిరి, బాతుక రామకృష్ణ,గుండాల ఏడుకొండలు, బోడ నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# రాత్లవత్ చంద్రు నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యానాయక్

దేవరకొండ ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ):-



డిండి మండలం లోని హజ్యా తండా గ్రామపంచాయతి పరిధిలోని జాల్ తండా కు చెందిన రాత్లవత్ కిర్య నాయక్ తండ్రి రాత్లవత్ చంద్రు నాయక్ దిన కర్మలో పాల్గొని చిత్రపటానికిపూలమాల వేసి నివాళ్లర్పించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులూ కేతావత్ భీల్యానాయక్ఆయన వెంట తౌక్లాపూర్ సర్పంచ్ పోలగంటి కృష్ణయ్య , స్థానిక సర్పంచ్ రాత్లవత్ జానకి ,కృష్ణ , లక్పతి నాయక్ ,వెంకటేష్ , చంద్రయ్య , రాములు , వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# (టి పి యు ఎస్) ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 జయంతి

దేవరకొండ ఏప్రిల్ 13 ( వార్త వేదిక సూర్య ):-

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీ యు ఎస్ )దేవరకొండ డివిజన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పుష్పాలంకరణతో ఘనంగా కొండమల్లేపల్లి అంబేద్కర్ సెంటర్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత కలలు గన్న రాజ్యాంగ ఫలాలు దేశంలోని పౌరులందరికీ అందాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా కార్యదర్శి నేలంటి వెంకటేశ్వర్లు, లెండాల వినోద్, దేవరకొండ మండల అధ్యక్ష కార్యదర్శులు అంకం శ్రీనివాస్,దాసోజు గణేష్, కొండమల్లెపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు కొమిరే సైదులు, బొమ్ము రవి, నేరేడు గోమ్ము మండల అధ్యక్ష, కార్యదర్శులు అప్పం రమేష్, దాసరి దాసరి ధనుంజయ, మండల బాధ్యులు భాస్కర్ రెడ్డి, పగిళ్ల సైదులు, దేవేందర్, అరుణ్, కొండయ్య, ట్రైబల్ గురుకుల బాధ్యులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

గట్టుప్పల.ఏప్రిల్14.వార్త వేదిక సూర్య:



గట్టుప్పల మండల కేంద్రం లో రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను సిద్దార్థ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బిమాగాని విజయలక్ష్మి, జంగయ్య,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



# అసమానతలపై అక్షర యుద్ధం చేసిన యోధుడు అంబేద్కర్

### బి అశోక్ కుమార్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య )

భారతదేశంలో దశాబ్దాలుగా నాటుకొని పోయిన అస్పృశ్యత, అంటరానితనం, సామాజిక దోపిడీ వంటి అసమానతలపై అక్షర యుద్ధం చేసిన యోధుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి అశోక్ కుమార్ కొనియాడారు.

భారత రాజ్యాంగ పిత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పజ్జూరి స్వామి గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. అవమానాలకు గురవుతున్న అణగారిన వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే అక్షరాలను ఆయుధంగా ఎంచుకొని అంబేద్కర్ చేసిన పోరాటం భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమన్నారు.రాజ్యాంగ పరంగా ప్రతి పౌరుడికి హామీ ఇచ్చిన మౌలిక హక్కులు అంబేద్కర్ దృష్టిలో సామాజిక విప్లవానికి బలమైన పునాది అయ్యాయని అన్నారు.ముఖ్యంగా సమానత్వ హక్కు ఆర్టికల్ 14, వివక్షత నిషేధం ఆర్టికల్ 15, ఉద్యోగాలలో సమాన అవకాశాలు ఆర్టికల్ 16, అణచివేతకు వ్యతిరేకంగా రక్షణలు వంటి అంశాలు సామాజిక న్యాయం సాధనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నూకల సంధ్యారాణి, సహాయ కార్యదర్శి సూరేపల్లి అమరావతి,సభ్యులు గుర్రం వెంకటరెడ్డి,ఎం.డి ఫిరోజ్, దువ్వ గీత,న్యాయవాదులు నూకల నరసింహారెడ్డి,మునగాల నారాయణరావు,మల్లేపల్లి ఆదిరెడ్డి, ప్రకాశ్,గిరి లింగయ్య గౌడ్,మంద నగేష్, జి.చక్రవర్తి,నాంపల్లి నరసింహ, ఎస్ . వి రమణ స్వామి, బి వెంకన్న, బి. సైదులు,అఫ్రోజ్, ఐలేష్,పిట్ట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 3 వ తేదీన నల్గొండ లో నిర్వహించనున్న "నల్గొండ ప్రోమో రన్" లో ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలి

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య )

సొసైటీ ఫర్ తెలంగాణ రన్నర్స్ ఆధ్వర్యంలో మే 3 వ తేదీన నల్గొండలో నిర్వహించనున్న "నల్గొండ ప్రోమో రన్" లో ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, సొసైటీ జనరల్ సెక్రటరీ మగ్గరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రన్నింగ్, ఫిట్నెస్ ప్రాధాన్యతను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడం, అలాగే జూన్ 7 న హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ వద్ద జరగనున్న తెలంగాణ రన్ 2026 కార్యక్రమాన్ని తెలంగాణ అంతటా విస్తరించేందుకు భాగంగా తెలంగాణ రన్ టూర్ లో రాష్ట్రం లోని పలు నగరాల్లో ఇలాంటి ప్రోమో రన్స్ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి నల్గొండ వాకర్స్ అసోసియేషన్ కమ్యూనిటీ పార్ట్నర్‌గా భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని, మరింత మంది రన్నర్స్, ఫిట్నెస్ ప్రేమికులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రన్ ఈవెంట్స్ లో పాల్గొనేవారు 8 రోజుల ముందే గూగుల్ ఫామ్ నింపాలి. 25/04/2026 న చివరి తేదీ కావున గూగుల్ ఫామ్ ఫిల్ చేసి పేరు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ తెలంగాణ రన్నర్స్ తరఫున మగ్గరి శ్రీనివాస్, రాఘవ్ సంకోజు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెం కటరెడ్డి



నల్గొండ టౌన్ ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య)

నల్లగొండ: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు వచ్చాయని, అం దువల్లనే అభివృ ద్ధి సాధ్యమైందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెం కటరెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పు రస్కరించుకొని నల్గొండ జిల్లా కేం ద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉ న్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాం స్య విగ్రహానికి పూలమాలవేసి ఘ నంగా నివాళులర్పించారు. అనం తరం డిఈఓ కార్యాల యం వద్ద ఏ ర్పాటు చేసిన సమావేశంలో మం త్రి మాట్లా డుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాం గాన్ని రచించి ప్రపంచంలోనే ప్రత్యే క గుర్తింపు తెచ్చుకున్నా రని అన్నా రు. అంబేద్కర్ ఆశయాల సాధన కు ప్రతి ఒక్క రు కృషి చేయాలని, విద్య కోసం ఎంతో కృషి చేసిన అంబే ద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని నల్గొండ జిల్లాలో విద్యాభి వృద్ధికి అ నేక కార్యక్రమాలు చేపట్టడం జరి గిందని, బొట్టు గూడ ప్రభుత్వ పాఠ శాలను 13 కోట్ల రూపాయలతో అ భి వృద్ధి చేయడమే కాకుండా ఇంట ర్ జూనియర్ కళాశాలను అభివృ ద్ధి చేయడం జరిగిందని, మహాత్మా గాంధీ యూని వ ర్సిటీ ఏర్పాటు చే యడం జరిగిందని, అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ చదువుకోవా లని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం కులమతాలకు అ తీతంగా అందరికీ రేషన్ కార్డులను ఇస్తున్నదని, అనేక సంక్షేమ పథకా లను అమలు చేస్తున్నదని తెలిపా రు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసి డెన్షియల్ పాఠశాలను ఏర్పా టు చేసి అన్ని కులాల, మతాల వా రికి ప్రవేశం కల్పించడం జరుగుతు న్నదన్నారు. నియోజకవర్గానికి ఒక టి చొప్పున తెలంగాణ మోడల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని, వీ టన్నిటి ద్వారా అందరూ చదువు కోవాలని పిలుపునిచ్చారు. డీఈఓ కార్యాలయ చౌరస్తాను అభివృద్ధిప రిచి సుందరీకరించి అంబేద్కర్ స ర్కిల్ గా నామకరణం చేయనున్న ట్లు మంత్రి తెలిపారు.

## డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ బోధనలు సమాజాన్ని సమానత్వం, అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాయి : మీసాల. సైదులు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య )

డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా జె . ఎన్.జె.పి లో పోస్ట్ లాన్– టి.జి, బిసి సంగం జె . ఎన్.జి.పి గర్ల్స్ హాస్టల్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించాము. ఈ సందర్భంగా అధ్యక్షులు ఎం. సైదులు మాట్లాడుతూ.. అంబేద్కర్ జయంతి కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, ఇది ప్రపంచానికి "జ్ఞాన దినోత్సవం" గా నిలిచింది.ఆయన బోధనలు సమాజాన్ని సమానత్వం, అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాయని అన్నారు. గర్ల్స్ హాస్టల్ కు సావిత్రిబాయి పూలే పేరు ను పెట్టి "సావిత్రిబాయి పూలే గర్ల్స్ హాస్టల్" గా, అలాగే ఎస్. సి/ ఎస్ .టి బాయ్స్ హాస్టల్‌కు "డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ హాస్టల్" గా పేరు మార్చాలని కమిషనర్ ని కోరారు. ఈ పేర్లు విద్యార్థుల్లో విద్య, సమానత్వం,సామాజిక న్యాయం పట్ల అవగాహన పెంపొందించడం లో ఎంతో ప్రేరణగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో విజలక్ష్మి ఉమెన్స్ సెక్రటరీ, రాము, పి. వినోద్,పోస్టులన్ మెంబెర్స్ మరియు ఆర్. కిరణ్ కుమార్ రాష్ట్ర బీసీ పాలిటెక్నిక్ ఉద్యగుల అధ్యక్షులు పాల్గొన్నారు.



## వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభం పై సమర శీల ఉద్యమాలు చేయాలి

### నల్లగొండ జిల్లా రైతాంగానికి రైతు సంఘం నేతలు పిలుపు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య )

భారతదేశంలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సంక్షోభంపై సమరశీల రైతాంగ ఉద్యమాలు చేయాలని, రైతాంగ హక్కుల పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్, తీగల సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి నల్లగొండ రైతంగానికి పిలుపునిచ్చారు. మంగళవారం నాడు నల్లగొండలోని ఏచూరి గార్డెన్లో నల్లగొండ జిల్లా రైతు సంఘం 24వ మహాసభలు జరిగాయి. రాష్ట్రంలో పండించిన పంటలకు మద్దతు ధరల చట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్న కాంగ్రెస్ హామీ నెరవేరలేదన్నారు. పైగా కేంద్ర ప్రభుత్వం పంటల కొనుగోలు యాప్లలో, యూరియా అమ్మకం యాప్ లు తెచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు. రైతాంగాన్ని, ప్రజలను రక్షించుకోవడానికి అన్ని వర్గాల ప్రజలను లను కలుపుకొని ఉద్యమం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ రావు, టి సాగర్, ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రైతుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదు. ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, పాలకుల నిర్లక్ష్యం మరోవైపు రైతన్నను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. ఈ నేపథ్యంలో గడిచిన మూడేళ్లలో జరిగిన పోరాటాలను సమీక్షించుకోవడానికి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ మహాసభలు ఒక వేదిక కానున్నాయి. పండించిన ప్రతి గింజకూ స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు మద్దతు ధర కల్పించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని అన్నారు. రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ అమలు కాకపోవడం, బ్యాంకుల వేధింపులపై చర్చ జరుగుతుందని అన్నారు. పోడు సాగుదారులకు హక్కు పత్రాల పంపిణీలో జరుగుతున్న జాప్యంతో అటవీ అధికారుల వేధింపులు ఎక్కువయ్యాయని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అసలైన సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి, ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చూడాలని అన్నారు. దేశవ్యాప్త రైతు ఉద్యమ అనుభవాలను, ప్రస్తుత రాజకీయ, ఆర్థిక పరిణామాలను వివరించారు. గత మూడేళ్లలో మండలాల వారీగా జరిగిన ఉద్యమాలను సమీక్షించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకున్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూలి వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, కార్పొరేట్ శక్తుల చొరబాటుపై మరియు నల్లగొండ జిల్లాలో నిర్మాణంలో ఉ న్న సాగునీటి ప్రాజెక్టుల సత్వర పూర్తికి నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రబీ సీజన్లో ఐకెపి కేంద్రాలను వెంటనే ప్రారంభించి వెంట వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వాటికి డబ్బులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాబోయే మూడేళ్ల కాలానికి చేపట్టబోయే ఉద్యమాలకు రూపకల్పన చేశారు. రైతు సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేసేందుకు జిల్లా రైతాంగం సమయత్వం కావాలని పిలుపునిచ్చారు.మహాసభల ప్రారంభ సూచికంగా సంఘం జెండాను ఆవిష్కరణ రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ ఆవిష్కరించారు.మహాసభలో సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా నాయకులు వి వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి , బండా శ్రీశైలం, కందాల ప్రమీల, దేవి రెడ్డి అశోక్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, చలకని మల్లయ్య, కత్తి శ్రీనివాస్ రెడ్డి, అయితరాజు నరసింహ, మారయ్య, ముత్తిలింగం తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం పేదవాడిచేతిలో బ్రహ్మాస్త్రం

## కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్గొండ టౌన్ ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య)

తిప్పర్తి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పే దవాడి చేతిలో బ్రహ్మాస్త్రమని రా ష్ట్ర రోడ్లు, భవనాలు, సిని మాటో గ్ర ఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంక టరెడ్డి అన్నా రు. డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ 135 వ జయంతిని పుర స్క రించుకొని మంగళవారం న ల్గొండ జిల్లా తిప్పర్తి మండల కేం ద్రంలో రోడ్లు, భవనాల శాఖ ఆ ధ్వ ర్యంలో 70 లక్షల రూపా యల వ్య యంతో తిప్పర్తి జంక్షన్ లో ఏర్పా టు చేసిన డాక్ట ర్ బి.ఆర్ అంబే ద్క ర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ల కాం స్య విగ్రహాలను ఆయన ఆవి ష్కరించారు. అంతేకాక 10 కోట్ల 7 5 లక్షల రూపాయల వ్యయంతో సుందరీకరించిన తిప్పర్తి జంక్షన్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స మావేశంలో మంత్రి మా ట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళ ల ఓటు హక్కు , అందరి చదువు కోసం ఎంతో కృషి చేశారని, అభి వృద్ధి చెందేందుకు చదువే ముఖ్య మని అన్నారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని అందరూ చదువుకో వాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం బడు గు, బలహీ న వర్గాల సంక్షేమం కో సం అనేక అభివృద్ధి సంక్షేమ కార్య క్రమాలను అమలు చేస్తున్నదని, వి ద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున 200 కోట్ల రూ పాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ పా ఠశాలలను నిర్మిస్తున్నా మని, నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి నల్గొండ జిల్లా కేంద్రం లోని ఎస్ఎల్బీసీ కాల నీలో నిర్మి స్తున్న యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ పాఠశా లను ఈ డిసెంబర్ చి వరినాటికి రాష్ట్ర ముఖ్యమంత్రి చే తులమీదుగా ప్రారంభించే ఏ ర్పా టు చేస్తామని తెలిపారు.

అలాగే నియోజకవర్గానికి ఒకటి చొ ప్పున పబ్లిక్ స్కూల్ కూ డా ఏర్పా టు చేయనున్నామని, గ్రామాలకు బస్సులు ఏర్పా టు చేసి వారి ఇంటి వద్ద నుండి విద్యార్థులను తీసుకు వెళ్లి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ ము చర్యలు తీసుకుంటున్న దని తెలిపారు. ముందుగా నియోజక వర్గానికి ఒక పబ్లిక్ స్కూల్ ఏర్పా టు చేస్తామని, ఇకపై ప్రభుత్వ పా ఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్ మీడి యం రెండు ఏర్పాటు చేయను న్న ట్లు మంత్రి వెల్లడించారు.

తిప్పర్తి మండలంలో రోడ్ల అభివృద్ధి కి చర్యలు తీసుకోవడం జరిగింద ని, లబ్ధిదారులకు 135 డబుల్ బె డ్ రూమ్ ఇండ్లు ఇవ్వగా, మరో 1 00 ఇండ్లను మంజూరు చేయడం జరిగింద ని, మొత్తం మొత్తం 235 ఇండ్లు నెల రోజుల్లో లబ్ధిదారులకు ఇవ్వనున్నామని తెలిపారు. అలా గే కోటి రూపాయల వ్య యంతో తి ప్పర్తి మండల కేంద్రంలో గ్రామపం చాయతీ భవ నాన్ని నిర్మించడం జ రుగుతున్నదని, ఇటీవలే 5 మహి ళా సంఘాలకు ఐకెపి ధాన్యం కొ నుగోలు కేంద్రాలను మంజూ రు చే యడం జరిగిందని, రైతులు నాణ్య మైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా లకు తీసుకువచ్చి మద్దతు ధర పొందా లన్నారు.

రోడ్లు, సంక్షేమ కార్యక్రమాలు అమ లుతో పాటు, ప్రత్యేకించి పిల్లల చ దువు కోసం తన వంతు సహకరి స్తానని, అభి వృద్ధితోపాటు ,విద్య అత్యంత అవసరం అని అన్నారు. రా ష్ట్ర ప్రభుత్వం మరో విడత ఇం దిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే తి ప్పర్తి మండల కేంద్రానికి మరో 100 ఇండ్లు మం జూరు చేస్తానని, తిప్ప ర్తి మండల కేంద్రంలో డ్రైనేజీ కోసం 10 కోట్ల రూపాయల విడతలవారీ గా ప్రభుత్వం ద్వారా మంజూరు చే యించేందుకు ప్రయత్నిస్తానని తెలి పారు. ఏఎమ్మార్పీ కాలువలకు 45 0 కోట్ల రూపాయలతో లైనింగ్ చే పట్టడం జరుగుతుందని, అది పూ ర్తయితే మండలం లో ని చివరి భూ ములకు కూడా సాగునీరు అందు తుంద న్నా రు.

అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ మహి ళ లకు ఓటు హక్కు కోసం డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కృషి చేశారని అ న్నారు. గతంలో తమ ప్రభుత్వ హ యాం లో కేంద్రంలో మహిళ బిల్లు కోసం ప్రయత్నం చేయడం జరి గిం దని, యూపీఏ ప్రభుత్వ హయాం లోనే మహిళ బిల్లు కావాలని కోర డం జరిగిందని ,మహిళా బిల్లుకు తమ ప్రభు త్వ పూర్తి మద్దతు ఉం టుందని, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అవసరమని, అయితే దీని ద్వారా 50 శాతం సీట్లు పెరు గుతాయని, ఈ విషయంలో దక్షిణ భారత దేశా నికి అన్యాయం జరి గిందని, మహిళా బిల్లు విషయమై రా ష్ట్ర క్యాబినెట్లో ఇదివరకే చర్చిం చడం జరిగిందని, అవస రమైతే మ రోసారి చర్చిస్తామని, దక్షిణ భారత దేశం ద్వారా నే సగం జిడిపి దేశా ని కి అందుతున్నదని అలాంటిది దక్షి ణ భారతదేశానికి అన్యాయం జర గకూడదన్నారు.

నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీని వాస్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ సామాజిక న్యా యానికి ప్రతీక అని, అణగారిన వ ర్గాల అభివృద్ధికి ఆయన ఎంతో కృ షి చేశారని, విద్య ,స్త్రీ పురుష స మానత్వానికి కృషి చేశారని అ న్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖ ర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూ ర్తిని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ప థకాల అమలులో ముందుకు తీ సుకు వెళుతున్నామని చెప్పారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే పేద విద్యార్థుల కు చదువు, రిజర్వేషన్లు వచ్చాయ ని, సమానత్వం వైపు అందరు అ డుగు వేయాలని కోరారు. తిప్పర్తి జంక్షన్ సుందరీకరణ, సెంట్రల్ లై టింగ్ పనులు ప్రారంభించుకోవ డం సంతోషక రంగా ఉందని అన్నా రు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పలు కార్యక్రమాలు

నల్గొండ టౌన్ ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య)

మర్రిగూడ బైపాస్ రోడ్డు దగ్గర... డీఈఓ కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.. అనంతరం అంబేద్కర్ భవన్లో పెరిక కరణ్ జయరాజ్ ఏర్పాటుచేసిన సహ పంక్తి భోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు...ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సిద్ధికి అందరూ కృషి చేయాలని... అంబేద్కర్ ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. నల్లగొండ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు,చీరా పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున రెడ్డి మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మాజీ ఎంపీపీ కరీం పాష, బొజ్జ వెంకన్న మాజీ జడ్పీటీసీ తుమ్మల లింగస్వామి.. కొండూరు సత్యనారాయణ కార్పోరేటర్లు మారగోని భవాని గణేష్ దొడ్డి రమేష్, కుందూరు ప్రవీణ్ రెడ్డి, స్వాతి రాజశేఖర్, బాణావత్ ద్దీప్లా, జమాల్ ఖాద్రి సర్పంచ్ లు పెరుమళ్ళ వేణు తీగల యాదయ్య... కనగల్ మండల పార్టీ అధ్యక్షులు అయితగొని యాదయ్య, పెరిక కరణ్ జయరాజ్,పెంద్యం ధనుంజయ, మాతంగి అమర్, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి, బీపంగి యాదయ్య గంజి రాజేందర్, సహపంకి భోజనంలో సిపిఎం నాయకులు హషం,వీరారెడ్డి భాషపాక హరికృష్ణ కత్తుల జగన్, ఠాగూర్ నరేందర్ సన్నీ రవి ప్రసాద్ స్వామి నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ ఆశయం చదువు- సమీకరించు - పోరాటం అనుగుణంగా అధ్యయనం - అధ్యాపనం - సామాజిక స్పృహ లక్ష్యాలుగా టి.ఎస్.యు.టి.ఎఫ్ ఏర్పాటు

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య )

టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కార్యాలయంలో భారత రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జన్మదినం ఘనంగా నిర్వహించారు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఏప్రిల్ 13 న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నల్లగొండ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ లో పని చేసినటువంటి జిల్లా సీనియర్ నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పూర్వ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల భాగంగానే సంఘాలు ఏర్పడ్డాయని క్యాడర్ల వారిగా ఉన్న ఉపాధ్యాయ సంఘాల నుండి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అన్ని కేడర్ల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పడిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కంటే ముందే ఏప్రిల్ 13– 2014 న



ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నుండి తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సంఘం ఏర్పాటు జరిగిందని, గత ఉపాధ్యాయ ఉద్యమాలతో పోల్చినప్పుడు ప్రస్తుత కాలంలో ఉపాధ్యాయ ఉద్యమాన్ని విస్తృత పరిచి సమస్యల సాధన కోసం అందరూ ఏకం కావాలని అన్నారు.

మరో ముఖ్య అతిథి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి మాట్లాడుతూ.. అంబేద్కర్ చదువు– సమీకరించు – పోరాటం అనే నినాదాలకు అనుగుణంగా అధ్యయనం – అధ్యాపనం – సామాజిక స్పృహ లక్ష్యాలుగా హక్కులు – బాధ్యతలు రెండు నేత్రాలుగా 43 మంది రాష్ట్ర కమిటీ సభ్యులతో ఏప్రిల్ 13, 2014లో అలుగుబెల్లి నర్సిరెడ్డి అధ్యక్షులు, చావ రవి ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పాటు జరిగింది. టీఎస్ యుటిఎఫ్ ఆశయ సాధనలో విధాన పత్రాన్నికి అనుగుణంగా 20 వేల సభ్యత నుండి నేడు 40 వేల పైగా సభ్యత్వాన్ని పొంది 50 వేల సభ్యత్వం వైపు దిశగా వెళుతూ నేడు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమాన్ని శాసించే స్థాయికి ఎదిగిందని కొనియాడారు. ఉద్యోగుల జె.ఎ.సి ల ఆధ్వర్యంలో ఏప్రిల్ 17 న నల్ల రిబ్బన్లతో నిరసన, మే 5న జిల్లాస్థాయిలో నిరసన జరిపి మే 14 న తదుపరి కార్యాచరణ ప్రకట చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టాప్రా రాష్ట్ర అధ్యక్షులు పి.కృష్ణమూర్తి, టి.ఎస్.యు.టి.ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, సొంబాబు, రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు వి. బంగారయ్య, పి నాగరాజ్జున, కుకడాల గోవర్ధన్, కె. గోవర్ధన్, శాంతి కుమార్, నర్రా సరళ, సుభాషిణి, పద్మ, అరుణ, వేదశ్రీ, టీఎస్ యుటిఎఫ్ నల్లగొండ జిల్లా కార్యదర్శులు వివిధ మండలాల బాధ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## డా. బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

### ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

గట్టుప్పల.ఏప్రిల్14.వార్త వేదిక సూర్య:

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు .మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో తహశీల్దార్ రాములు సర్పంచ్ నామని జగన్నాథం ఎస్ఐ సంజీవ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. తహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ రాములు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వసంతలక్ష్మి, పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ సంజీవ రెడ్డి అంబేద్కర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ దళితుల జీవితాలను మెరుగుపరిచేందుకు కృషి చేసి వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు.వారి ఆశయ సాధనకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండు యాదగిరి రెడ్డి, బిఆర్ఎస్ మండల కన్వీనర్ యిడం కైలాసం,దోర్నాల భరద్వాజ్ నేత, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ తాటి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి షఫీ, ఉప సర్పంచ్ ఖమ్మం లక్ష్మయ్య, బొట్ట శివ వార్డు సభ్యులు పున్న కిషోర్, కర్నాటి వెంకటేశం,పెదగని నరేందర్, పున్న ఆనంద్ శివ,మొద్దు గణేష్, నారని జగన్,బిమాగాని మల్లేశం,చిలుకూరి ఆంజయ్య, కమ్మం శ్రీనివాస్, దుబ్బాక మల్లేశం, కమ్మం రాజశేఖర్, మొద్దు నవీన్ కమ్మం నరేశ్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని రక్షించుకుందాం : సిపిఎం

నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య )



భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్పు చేసి మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తెస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డిలి పిలుపునిచ్చారు.మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా డిఇఓ కార్యాలయం దగ్గర గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అసమానతలు లేని లౌకిక రాజ్యాంగ అందరికీ సమాన హక్కులు బాధ్యతలు కల్పించిన రాజ్యాంగాన్ని నేడు కేంద్ర ప్రభుత్వం మనువాద సిద్ధాంతం తీసుకువచ్చి కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చులు పెడుతుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పజెప్పుతో దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు కార్పొరేట్ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు బ్రిటిష్ వారితో పోరాడి కార్మికుల కోసం అనేక చట్టాలు సాధించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, గుండాల నరేష్, జంజరాల శ్రీనివాస్ గంజి రాజేష్, సిహెచ్ అనురాధ కే సైదులు,మన్నే శంకరయ్య,పెరిక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, నల్గొం డ మేయర్ బుర్రి చైతన్య శ్రీని వాస రెడ్డి ,విశాంత ఐఏఎస్ అధికారి చో ల్లేటి ప్రభాకర్,

నల్గొండ టౌన్ ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య)



మార్కెట్ కమిటీ చై ర్మన్ జూకురి రమేష్, మాజీ జె డ్పి టిసి లక్ష్మయ్య, వివిధ దళిత సం ఘాల నాయకులు తదితరులు ఈ సమావేశంలో మాట్లాడారు. రె వె న్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీ నివా స్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదన పు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషన ల్ ఎస్పీ రమేష్ జ్జిల్లా అధికారులు, వివిధ దళిత సంఘాల నాయకు లు, తదితరులు, ఈ కార్య క్ర మాని కి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరే షన్ ద్వారా విద్యా ర్థు లకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.

## దుబ్బచర్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**మహేశ్వరం ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య ):** మహేశ్వరం:- మండల దుబ్బచర్ల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీ (మీస్రా) మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలో నడవాలని నాయకులు పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వం, న్యాయం, విద్యాభివృద్ధి కోసం అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నడ్డి సామెల్ రాజ్, కే. సుధాకర్, దాసరి కృష్ణ, ఎర్ర వెంకటయ్య, అంజయ్య, బాలస్వామి, శ్రీధర్, జాను నాయక్, రమేష్ నాయక్, నడ్డి జంగయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించారు.

## మహనీయుల జయంతి జ్ఞాన పాదయాత్ర



**(యాదాద్రి భువనగిరి బ్యూరో ),ఏప్రిల్ 14 వార్త వేదిక సూర్య:** తెలంగాణ పొలిటికల్ యువజన సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు తంగళ్ళపల్లి గిరిధరాచారి ఆధ్వర్యంలో తొలి మలిదశ అమరుడు శ్రీకాంతచారి స్వగ్రామం నుండి వారి త్యాగాలను స్మరిస్తూ 27 గ్రామాల మీదుగా 100 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. మహనీయుల త్యాగాలను. బోధించిన విలువలను. ప్రజల్లోకి తీసుకొని చైతన్యం చేయడం యువత సామాజిక బాధ్యత అని గిరిధరచారి అన్నారు. .. స్వేచ్ఛ మానవత్వం సోదర భావం విలువలను పెంపొందించడం అంటరానితనం మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో యువత ముందు వరుసలో ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ మాఫియా ను అరికట్టాలని. గ్రామాలలో మద్యం దుకాణాలు నివారించాలని ప్రజల్లో చైతన్యం కల్పించడం ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. మాజీ ఎంపీ బూర నర్సింహ గౌడ్ పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఇంజమూరి. రాము జిల్లా ప్రధాన కార్యదర్శి కొంగరి.మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు. తొర్రి సురేష్, జిల్లా మీడియా ఇంచార్జ్ సురుపంగా. కుమార్, జిల్లా కోశాధికారి కుంచం.రాజు, సహాయ కార్యదర్శులు పడిగం శ్రీనివాస్, మహంకాళి సురేష్ చారి, అసెంబ్లీ అధ్యక్షులు.నామోజు రాజు చారి రాళ్ల బండి కృష్ణ చారి, చిన్నోజు నరహరి చారి, ప్రచార కార్యదర్శి కారుగంటి ప్రేమ్ కుమార్, బండారు బాబురావు, నవీన్ కుమార్, తరుణ్, తేజ్ శ్రీనాథ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళులు



**మోత్కూరు, ఏప్రిల్ 14( వార్త వేదిక సూర్య):** అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని బి.ఆర్.ఎస్. మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో మోత్కూరు లో ఆయన విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. మండల ,పట్టణ శాఖ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్ , జంగ శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ , కౌన్సిలర్లు నల్ల మధు, సుల్తాన్ స్వామి కొండ సోమల్లు, సోషల్ మీడియా మండల కన్వీనర్ పొన్నెబోయిన మత్యగిరి , స్థానికులు కోక బిక్షం, బందెల శ్రీను, కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....... పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండగోని రామచంద్రుగౌడ్ , యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీకార్యదర్శి మందుల సురేష్, స్థానిక నాయకులు సుంకిశాల అనిల్ , బొమ్మగాని ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు. భాజపా ఆధ్వర్యంలో...... భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య, జిల్లా నాయకులు కొనతం నాగార్జున రెడ్డి, గుజ్జ సోమనర్సయ్య గౌరు శ్రీనివాస్ గుప్తా, కందుకూరి ప్రకాష్ , తుమ్మల మురళీధర్ రెడ్డి, దయ్యాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో..... . అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ మండల అధ్యక్షులు కూరేళ్ళ కృష్ణ, పందుల యాదగిరి, బూడిద మల్లేష్ సుంకేశాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు. డిఫెన్స్ వినియోదారుల సంఘం ఆధ్వర్యంలో...... డిఫెన్స్ వినియోగదారుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పుష్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు గుమ్మడేల్లి పరశురాములు, నాయకులు సీ.హెచ్ ప్రతాప్,ఎడ్ల నరేష్, కే రాజు తదితరులు పాల్గొన్నారు. మాదిగ ఉద్యోగులసంఘంబి ఆధ్వర్యంలో....... అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మాదిగల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మందుల కృష్ణయ్య, కూరెళ్ల యాకస్వామి, బాలెంల నరేష్, దర్శనం వెంకన్న, కూరేళ్ళ రవి, ఎర్రబెల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ దుస్తులతో ఆలయాలకు వెళ్లాలి



**మోత్కూరు, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని అంగడి బజార్ లో ఉన్నట్టువంటి శ్రీ అభయ వీరాంజనేయ స్వామి ఆలయానికి వచ్చే భక్తులు సాంప్రదాయ దుస్తులతో వెళ్లాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న సూచించారు. మంగళవారం ఆ ఆలయానికి వచ్చిన 250 మంది భక్తులకు కాషాయం లుంగీ టీ షర్టులను వెంకన్న అర్చకులు పారునంది సూరిబాబు శర్మ చేతుల మీదుగా ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా అర్చకులు సూరిబాబు శర్మ మాట్లాడుతూ ఆలయానికి సాంప్రదాయ దుస్తులతో వెళ్లాలని భక్తితో కూడిన కార్యక్రమాన్ని వెంకన్న గుప్తా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బుస్స రవి గుప్తా, పోచం కన్నయ్య నేత గౌరు శ్రీనివాస్ గుప్తా, ఏలే నగేష్, జిట్ట నరేష్, జల్దీ సత్యనారాయణ, పులకరపు వేణు, శివ చారి, ఇంద్ర శేఖర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథం

# అంబేద్కర్ అందించిన రాజ్యాంగం



▶▶ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**( యాదాద్రి భువనగిరి బ్యూరో )**

**ఏప్రిల్ 14 వార్త వేదిక సూర్య:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నా భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించగా ఈ ర్యాలీలో ఎమ్మెల్యే గారితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్దకు చేరుకున్న అనంతరం ఎమ్మెల్యే గారు డాక్టర్



బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులు కల్పించే గొప్ప గ్రంథమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం సాధించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం గారు, జిల్లా అధికారులు,చైర్మన్లు,స్థానిక ప్రజాప్రతి నిధులు,అన్ని పార్టీల నాయకులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఎండి తండాలో రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకలు

**అంబేద్కర్ కి ఘన నివాళులు అర్పించిన సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్**



**మహేశ్వరం ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలం ఎన్ డి తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్, పాలకవర్గంతో, బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావి న్యాయ శాస్త్ర కోవిదుడు భారత రాజ్యాంగ రూపశిల్పి భారతదేశ మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రి, ప్రసిద్ధ ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ దార్శనికుడు సంఘ సంస్కర్త విధ్యా ప్రదాత అసమానతలు అంటరానితనం నిర్మూలన కోసం తిరుగుబాటు జెండా ఎగరేసి బోధించు, సమీకరించు, పోరాడు అంటూ జన ప్రభంజనాన్ని జాగృతం చేసిన సామాజిక విప్లవకారుడు అనగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురించి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్, ఉప సర్పంచ్ సురేఖ సురేష్, క్రమ కార్యదర్శి నవనీత, వార్డ్ మెంబర్స్, రాణి భాస్కర్, చందర్, హరిలాల్, ప్రియాంక వెంకటేష్, సాల్మి గోవిందు, అంజి, సాయి,గ్రామ శాఖ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్





**మహేశ్వరం ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్ లో గల బడంగ్ పేట్ డివిజన్ లోని బడంగ్ పేట్ గ్రామంలో ఉత్సవ కమిటీ సభ్యులు గట్టు శ్రీనివాస్, ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,135 వ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు...ఈ యొక్క కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు,హాజరై అంబేద్కర్, విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు, మాట్లాడుతూ అంబేద్కర్, భారతదేశానికి సామాజిక న్యాయం, సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణకు మార్గదర్శకుడని అన్నారు. అంబేద్కర్, ఆశయాలు ప్రతి భారతీయుడి జీవితంలో ప్రతిబింబించాలి అని ఆయన పేర్కొన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి అంబేద్కర్, చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. అదేవిధంగా, ప్రియతమ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ,అంబేద్కర్,సిద్ధాంతాల ఆధారంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, సామాజిక న్యాయం, సర్వ సమానత్వం సాధనలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్ పేట్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, బిజెపి సీనియర్ నాయకులు సామ సంజీవ రెడ్డి, గుర్రం మల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్లు గౌర రమాదేవి శ్రీనివాస్, బంగారు అనిత ప్రభాకర్, బిజెపి సీనియర్ నాయకులు చిత్రం శ్రీనివాస్, రేసు నరసింహారెడ్డి, దేశపాక జగన్, సామ సుధాకర్ రెడ్డి, బెల్దే జగదీశ్వర్ రాజు, మోర మహేందర్, ఓబిసి మోర్చా నాయకులు లాలా సందీప్, బిజెపి ప్రధాన కార్యదర్శి మురళీధర్ రెడ్డి, కార్యదర్శి ప్రవీణ్ గౌడ్, అంకం గారి శ్రీనివాస్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్, వెంకటరత్నం, ముదిగొండ కిషన్, మల్లేష్, మహిళా మోర్చా నాయకురాలు కావ్య, ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహనీయుని స్ఫూర్తితో ఐక్యత చాటుకుందాం

**- కందుకూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**



**మహేశ్వరం ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల పరిధిలోని చౌరస్తాలో మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించడం జరిగింది ఈ కార్యక్రమానికి బిజెపి రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి పాల్గొని మాట్లాడుతూ భారతీయ సమాజానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శనీయం అని భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య గణతంత్ర లౌకిక రాజ్యాంగ వర్ధిల్లడం వెనుక అంబేద్కర్ కృషి ఉందని తెలియజేశారు ఆ మహనీయుని ఆశయాలకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్మటి దేవేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు ముదిరాజ్ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సాధన మల్లారెడ్డి సీనియర్ నాయకులు చిట్టా రాజేందర్ రెడ్డి ఎగ్గిడి సత్తయ్య బక్క మల్లేష్ ప్రధాన కార్యదర్శులు చిలకల రఘునందన్ గౌర ప్రభాకర్ సురసాని భూమి రెడ్డి ప్రజాప్రతినిధులు రమేష్ నరేష్ అచ్చన పాండు కళ్లెం సుధాకర్ రెడ్డి కళ్లెం చెన్నారెడ్డి సామల దయాకర్ రెడ్డి నరసింహ నవీన్ మోటే జంగయ్య వడ్డే శ్రీరాములు పేరటి రవి ముదిరాజ్ రాములు మహేష్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలలో ఏడుగురికి గాయాలు



**మోత్కూరు, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండలం పాలడుగు గ్రామ శివారులో వలిగొండ తొర్రూరు ప్రధాన రహదారిపై వరుసగా మంగళవారం ఉదయం తెల్లవారుజామున రెండు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనల్లో ఏడుగురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే మంగళవారం తెల్లవారుజామున మహబూబాద్ జిల్లా తొర్రూరు నుండి హైదరాబాద్‌కు వెళుతున్న కారు అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. హయత్‌నగర్‌కు చెందిన (టీజీ 11 టీ 5450) కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా, సమాచారం అందుకున్న 108 సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని వారిని భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం జరిగిన కొద్దిసేపటికే అదే ప్రాంతంలో మరో ప్రమాదం చోటుచేసుకుంది. ముందుగా వెళుతున్న బైక్ ను మరో బైక్ వెనుక నుండిఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. వరుసగా జరిగిన ఈ ప్రమాదాలతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. ఈ రహదారిపై హెచ్చరిక బోర్డులు లేకపోవడం, వల్లనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలంటే వెంటనే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, భద్రతా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు .సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 19 ఉచిత వైద్య శిబిరం

**మోత్కూరు, ఏప్రిల్ 14 ( వార్తా వేదిక సూర్య ):** మ్యాట్రిక్స్ హాస్పిటల్ రామంతపూర్ వారి సౌజన్యంతో ఈనెల 19న స్థానిక శ్రీ లక్ష్మీ నర్సింహ్మా ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్. డాక్టర్ గుర్రం లక్ష్మీ నర్సింహ్మారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ శిబిరంలో బీపీ, షుగర్, కిడ్నీలకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మహనీయుల స్ఫూర్తితో ఐక్యతను చాటుదాం

▶▶ "జిల్లా కేంద్రంలో ఘనంగా భీమ్ యాత్ర"

▶▶ భీమ్ యాత్రలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు





**(యాదాద్రి భువనగిరి బ్యూరో ),ఏప్రిల్ 14 వార్తా వేదిక సూర్య::** మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ , బాబు జగ్జీవన్ రామ్ ల స్ఫూర్తితో అణగారిన వర్గాల ఐక్యతను చాటుదామని మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భీమ్ యాత్ర ప్రారంభం సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటిత పరచి విద్యా ఆవశ్యకతను తెలిపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అయితే ఈ దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించి మనుషులందరూ సమానమే అని సమాన హక్కులు కల్పించిన మహనీయుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని అలాగే హక్కులు అనేవి అడుక్కుంటే రావని పోరాడి సాధించుకోవాలని చెప్పిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. వారు సూచించిన మార్గాలను, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ముందుకు సాగాలని అన్నారు. భారత రాజ్యాంగ ఫలాలు అన్ని వర్గాల ప్రజలు అందిపుచ్చుకొని సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భీమ్ యాత్ర హైదరాబాద్ చౌరాస్తా నుండి ప్రారంభమై నల్గొండ చౌరస్తా, జంఖాన్ గూడా, బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా, పాత బస్టాండ్ నుండి తిరిగి అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. యాత్రలో పాల్గొన్న... బట్టు రాంచంద్రయ్య, నాగరం అంజయ్య , బర్రె జహంగీర్,దొనకొండ రాములు సురుపంగా శివలింగం,వీణ ఇలియస్, కర్తల శ్రీనివాస్ ,ఇటుకల దేవేందర్, కుతడి సురేష్, నాగరం శంకర్, కనుకుంట్ల రమేష్ కోటి, చింతల శివ ,వనం రాజు, కారుపటి రాజు,బర్రె నరేష్, కౌన్సిలర్స్, బొంతల నర్సింగ్ రావు, జాలిగం విగ్నేష్, బర్రె పూజిత,బట్టుపల్లి అనురాధ, బర్రె ప్రమీల, గాయపక శ్రవణ్,జాలిగం శివ,కాశపక మహేష్ ,ఆనంపట్ల కృష్ణ, దుబ్బ రామకృష్ణ మాదిగ సురేష్, వడ్డేపల్లి దాస్ ,హాస్టల్ విద్యార్థులు, జైభీం ఆటో యూనియన్ తదితరులు పాల్గొన్నారు..

వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
బుధవారం,
ఏప్రిల్ 15, 2026

## కల్వకోల్‌లో ఘనంగా అంబేద్కర్ 135 జయంతి వేడుకలు

**- గ్రామ సర్పంచి బక్కని లక్ష్మమ్మ**



**మహేశ్వరం ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామపంచాయతీలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ గారు ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ రూపశిల్పి, తొలి న్యాయశాఖ మంత్రి, ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్తగా దేశానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. సమాజంలో ఉన్న అసమానతలు, అంటరానితనం నిర్మూలన కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. “బోధించు, సమీకరించు, పోరాడు” అనే ఆయన సందేశం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ శ్రీనివాస్, ఉపసర్పంచ్ జనార్దన్ గౌడ్, వార్డు సభ్యులు కాసాని శ్రీనివాస్ గౌడ్, ఎర్ర బన్నీ, బొజ్జం మల్లేష్, బొజ్జం శివ, తిరుమల యాదయ్య, గ్రామ పెద్దలు బక్కని రవి మాదిగ, సాయిని జైపాల్ రెడ్డి, కాసాని ఆనంద్ గౌడ్, బక్కని అశోక్, బక్కని రాజు, బక్కని సుమన్, ఎర్ర నవీన్ కుమార్, బక్కని రవీందర్, శ్రీనివాస్, మహేందర్, శేఖర్, కుమార్, భాస్కర్, బడుసు చంద్రయ్య, శంకరయ్య, రాజశేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తాజ్ పూర్ లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**– నివాళులు అర్పించిన సర్పంచ్ లిర్యాకల సంతోష శ్రీనివాస్**



**( యాదాద్రి భువనగిరి బ్యూరో ), ఏప్రిల్ 14 వార్త వేదిక సూర్య:** డా, బి. ఆర్ అంబేద్కర్‌లి జయంతి ని పురస్కరించుకొని తాజ్ పూర్ లో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ పాలకవర్గం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా స్థానిక సి.ఐ చంద్రబాబు, ఎస్హెచ్ఓ అనీల్ కుమార్ పాల్గొని నివాళులు అర్పించి సేవలను కొనియాడారు....ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల హక్కుల కోసం, దళిత పీడిత బహుజన వర్గాల స్వేచ్ఛ కోసం వారు రచించిన రాజ్యాంగం ఎంతో గొప్పదని కొనియాడారు... ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బి, నరేందర్, ఉపసర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు పల్లెపాటి కృష్ణ, మహ్మద్ గాలిబీ యాకుబ్, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి బాల్ రాజ్, బీట్కూరి మహేష్, వరిగంటి మానస నాగరాజు, షేక్ అహ్మద్, మరియు మాజీ సర్పంచ్ లు,అన్ని కుల సంఘాల నాయకులు, యువకులు, మహిళలు, గ్రామ పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించారు.

## కాంగ్రెస్ పార్టీ కోసమే నిరంతరం కృషి చేశా....కో ఆప్షన్ పదవి ఇవ్వండి

**- పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీనివాస్**






**మోత్కూరు, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన మండల కాంగ్రెస్ నాయకుడు, మాజీ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వార్డు సభ్యులు ఎడ్ల శ్రీనివాస్ త్వరలో మున్సిపల్ పాలకవర్గంలో నియమించే మున్సిపల్ కో ఆప్షన్ (నామినేటెడ్) ఎన్నికల్లో తనకు కో ఆప్షన్ పదవి ఇవ్వాలని పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నారు. గత 30 ఏళ్లుగా తాను కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో పని చేస్తున్నానని, 2006 లో వార్డు సభ్యునిగా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేశానని శ్రీనివాస్ మంగళవారం “వార్తా వేదిక సూర్య” ప్రతినిధి” తో మాట్లాడుతూ తెలిపారు. పార్టీలో కాకుండా ఎన్ ఎస్ యూ ఐ, యూత్ కాంగ్రెస్ లో అనేక పదవులు పొందినట్లు తెలిపారు.1996లో గాంధీ పబ్లిక్ సిటీ వింగ్ లో వలిగొండ మండలం నాగారం గ్రామంలో జిల్లా ట్రైనర్ల శిక్షణా శిబిరంలో పాల్గొన్నట్లు తెలిపారు. అప్పటి మాజీ మంత్రి , రామన్నపేట ఎమ్మెల్యే ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి, హయాంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో, ఎన్నికల వేళ విస్తృతంగా పాల్గొన్నారు అని వివరించారు.ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీకి కట్టుబడి ఉన్న తాను సామాజిక సేవా కార్యక్రమాలల్లో సైతం కొనసాగుతున్నానని, ఎమ్మెల్యే, ఎంపీలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తనను మున్సిపల్ కో ఆప్షన్ పదవికి ఎంపిక చేయాలని శ్రీనివాస్ కోరుతున్నారు.




# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- నివాళులర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**






**యాదగిరిగుట్ట ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య )** :పట్టణంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత రోడ్డు భద్రత లో భాగంగా అవగహన కల్పించడం కోసం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయానికి మార్గదర్శిగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్, చిన్ననాటి నుంచి ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నప్పటికీ, విద్యను ఆయుధంగా తీసుకుని ప్రపంచ స్థాయి విద్యను అభ్యసించి, భారతదేశానికి గొప్ప దిశానిర్దేశం చేశారు అని అన్నారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించేలా రాజ్యాంగాన్ని రూపొందించడం ఆయన గొప్ప కృషి అని సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు, కులవ్యవస్థకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం ఎన్నటికీ మరువలేనిదని ఆయన అన్నారు. విద్య పొందండి, సంఘటితమవండి, పోరాడండి అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు.ప్రభుత్వం కూడా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పేదలు, దళితులు, బీసీల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. యువత అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని చదువులో ముందుండి, సమాజానికి ఉపయోగపడేలా ఎదగాలని కోరారు. సమానత్వం, సోదరభావం, న్యాయం అనే విలువలను మన జీవితంలో ఆచరించాలి. చివరగా మనమందరం కలిసి అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమానత్వ సమాజాన్ని నిర్మించేందుకు కట్టుబడి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు బూడిద జానీ, మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రమ్య రామ్ చందర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మరియు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు





**మహేశ్వరం ఏప్రిల్ 14 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని మహేశ్వరం మండలంలో నాగారం, మంచన్‌పల్లి చౌరస్తా మరియు గ్రామంలో, మహేశ్వరం మండల కేంద్ర చౌరస్తాలో, తుక్కుగూడ, మహంకాళి చౌరస్తా, బడంగ్‌పేట్, బాలాపూర్, గాయత్రి నగర్, జిల్లెల్‌గూడ, అంబేద్కర్ నగర్ ప్రధాన కూడళ్లలో భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) గారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారు భారత దేశానికి అందించిన సేవలు అమూల్యమని, ఆయన రూపొందించిన రాజ్యాంగం దేశ ప్రజల హక్కులకు బలమైన రక్షణ కవచంగా నిలిచిందని పేర్కొన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల సూత్రాలను సమాజంలో స్థాపించేందుకు అంబేద్కర్ జీవితాంతం పోరాటం చేశారని అన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం విద్యనే ప్రధాన ఆయుధంగా భావించి “శిక్షణ పొందండి, సంఘటితమవం డి, పోరాడండి” అనే మహోన్నత సందేశాన్ని ఇచ్చారని గుర్తుచేశారు. సామాజిక న్యాయం సాధనలో భాగంగా ఆయన చేసిన కృషి వల్లే దళితులు, పేదలు, వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగ పరిరక్షణలు, రిజర్వేషన్లు లభించాయని తెలిపారు. అలాగే, మహాత్మా గాంధీ గారి ఆలోచనలను, అంబేద్కర్ గారి ఆశయాలను సమన్వయం చేస్తూ “జై బాపు -- జై భీమ్” ఉద్యమాన్ని మరింత బలపరచాల్సిన అవసరం ఉందని కేఎల్ఆర్ గారు అన్నారు. ఈ ఉద్యమం ద్వారా సమాజంలో సమానత్వం, సామరస్యత, సామాజిక న్యాయం మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.దేశంలో ప్రజా స్వామ్య వ్యవస్థ బలపడటానికి, మహిళలకు సమాన హక్కులు రావడానికి, కార్మికులకు రక్షణ కల్పిం చడానికి అంబేద్కర్ గారి పాత్ర విశిష్టమని పేర్కొన్నా రు. సమాజంలో అసమానతలు తొలగించడానికి, ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు కల్పించడానికి ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంబేద్కర్ గారి ఆశయాలను సాధించేందుకు కట్టుబడి పనిచేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పలుచోట్ల పేదలకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**- కౌన్సిలర్ కాటబత్తిని స్వప్న ఆంజనేయులు**



**యాదగిరిగుట్ట ఏప్రిల్ 14 ( వార్త వేదిక సూర్య ) :** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని నాలుగవ వార్డు కౌన్సిలర్ కాటబత్తిని స్వప్న ఆంజనేయులు అన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా ఈనెల 13 నుండి 18 వరకు నిర్వహించనున్న అరైవ్ అలైవ్ కార్యక్రమం విజయవంతం కావాలని ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రెండవ రోజు మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ప్రతిజ్ఞలు నిర్వహించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే జంక్షన్ లను గుర్తించి జీబ్రా క్రాసింగ్ లేన్, మార్కింగ్ లు, బ్లాక్ స్పాట్స్ వద్ద వార్నింగ్ బోర్డులు, లైటింగ్ మెరుగుదల చేపట్టాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు.అరైవ్ అలైవ్ లో భాగంగా రోడ్డు భద్రతపై వార్డులోని ప్రజలందరికీ కౌన్సిలర్ కాటబత్తిని స్వప్న ఆంజనేయులు అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని కోరారు. నాలుగో వార్డ్ లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పన్నీరు లక్ష్మణ్, ములుగు నరసింహ, విజయ్, వార్డు ప్రజలు విజయ, మాధవి, అండాలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- బి.ఆర్.ఎస్.ఎస్. రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్**



**మోత్కూరు, ఏప్రిల్ 14 (వార్తా వేదిక సూర్య):** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా మోత్కూరులో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మెంట నగేష్, గ్రంథాలయం చైర్మన్ కోమటి మత్స్య గిరి, స్థానిక నాయకులు ఎర్రవెల్లి నర్సయ్య,దామరోజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కలలుగన్న సమాజ స్థాపనకు కృషి



**మహేశ్వరం ఏప్రిల్ 14 , (వార్తా వేదిక సూర్య) :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కలలుగన్న సమసమాజ స్థాపన కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని సింగిల్ విండో డైరెక్ట్, మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరా చారి పేర్కొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మునిపంపుల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..అంబేద్కర్ కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని కొనియాడారు. దేశం లో ప్రతి రాజకీయ పార్టీపై అంబేద్కర్ ప్రభావ ముందని, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్లో ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. అవకాశం వచ్చిన ప్రతిసారి డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని బీజేపీ గౌరవించిందని, 1990లో బీజేపీ మద్దతుతో ఉన్న ప్రభుత్వం ఆయనకు అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేసిందని గుర్తు చేశారు. అంబేద్కర్ జీవి తానికి సంబంధించి ఐదు ప్రధాన ప్రదేశాలను గుర్తించి పంచతీర్థాలుగా అభివృద్ధి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ యాదాసు లక్ష్మణ్ సీనియర్ నాయకులు డోగిపర్తి భాస్కర్ ఏలూరు రవి సిందం లింగయ్య గుండాల అంజయ్య చోల్లేటి చంద్రశేఖరాచారి బూడిద కిరణ్ కర్నాటి నరేష్ నేత కర్నాటి రాము బూడిద మల్లేష్ పాలాల శేఖర్ కూరెళ్ళ రామకృష్ణ గాదే స్వామి సురపల్లి వీరేందర్ బూడిద గణేష్ కన్నెకంటి వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**